News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :80 | ఖమ్మం | బుధవారం, మే 7, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

### గాలి జనార్ధన్ రెడ్డి సహా దోషులందరికీ

# 7 ఏళ్ల జైలు శిక్ష

**ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్ధన్ రెడ్డి దోషి: సబితా ఇంద్రారెడ్డి నిర్దోషి**



- ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు తుది తీర్పు
- గాలి జనార్దన్‌రెడ్డి సహా ఐదుగురికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కృపానందంలకు విముక్తి
- 15 ఏళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం వెలువడిన తీర్పు

రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) అక్రమాల కేసుకు సంబంధించి నాంపల్లిలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తన తుది తీర్పును వెలువరించింది. సుమారు 15 సంవత్సరాల సుదీర్ఘ విచారణ

వివరాలు 2లో..



# ములుగు జిల్లాలో ముమ్మరంగా మైనింగ్ అక్రమాలు

- "ఇసక పాలసీ పేరుతో మొదలైన నూతన చట్టాలు.. గ్రావెల్ మాఫియాకి అవకాశాలుగా మారాయి..."
- "మండలాలలో రెవిన్యూ అధికారులు ఉన్నా లేనట్టే" కానరాని రెవిన్యూ అధికారుల జాడ.!.."
- "జిల్లా ఉన్నతాధికారి ఆదేశాలు సైతం, మండల అధికారులకు లెక్కలేదా.?"
- "టిప్పర్లతో ఇసక డంపింగ్ కి పర్మిషన్ ఉందా.?"
- "మార్పు నెపం తో అంధకారంలోకి గిరిజన చట్టాలు.."
- "జాలర్ల ఆకస్మిక మరణాలకి నదిలో అడ్డగోలు తవ్వకాలే కారణమా.!

## "క్షేత్రస్థాయిలో మైనింగ్ తనిఖీలు మూన్నాళ్ళ ముచ్చటైనా.?"



"ములుగు జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి భార్గవ్" తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుక పాలసీ విధానంలో నూతనంగా తీసుకు వచ్చినటువంటి మార్పు కాస్త, గిరిజన చట్టాలకు శాపంగా మారాయి.. రాత్రి పగలు అనే తేడా లేకుండా గిరిజన ప్రాంత ప్రజలకు టిప్పర్ల మోత, స్థానికులకు కునుకు మీద నిద్ర లేకుండా చేస్తున్నాయి. నూతన ఇసుక పాలసీని అడ్డుపెట్టుకొని రైసింగ్ కాంట్రాక్టర్లు ములుగు జిల్లా వ్యాప్తంగా, ఇసుక పాలసీ పేరుతో ప్రభుత్వానికి దరఖాస్తు రూపంలో అర్జీ పెట్టిన పట్టా సరిహద్దులు ఒకటి.! రైజింగ్ కాంట్రాక్టర్స్ ఇసుకను తోడుతున్న సైట్ మరొకటి . జరుగుతున్నటువంటి ఈ అక్రమ నిర్వహాలన్నీ టీ.జీ.ఎం.డి.సి పర్యవేక్షణలో జరగడం గమనార్హం. జిల్లా స్థాయి నుంచి ఎప్పటికప్పుడు ఇసుక రీచులపై క్షేత్రస్థాయిలో తనిఖీలు జరుగుతున్నాయని ప్రచారం చేసుకుంటున్నారే కానీ. ఎక్కడ కూడా చట్టబద్ధమైన కార్యకలాపాలు ఇసుక క్వారీలలో జరగట్లేదని గిరిజన ప్రజలు వాపోతున్నారు.. అంతేకాకుండా ములుగు జిల్లాలో ప్రస్తుతం కేంద్ర బలగాలకి, మావోయిస్టుకి జరుగుతున్నటువంటి భీకర పోరులో రాత్రివేళ ఇసుక రీచ్లలో ఉపాధి నిమిత్తం అడుగు బయటికి పెట్టాలి అంటే" ప్రజలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని కొనసాగే పరిస్థితులు నెలకొన్నాయి..గిరిజనులకు లబ్ధి చేకూర్చడం కోసం ప్రభుత్వాలు ఇసుక రీచులను ప్రవేశపెడితే" అర్ధరాత్రి లోడింగ్ సమయాలు ప్రాంత ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారుతున్నాయి..170 యాక్ట్ ప్రాంతాలలో రాత్రి సమయంలో లోడింగ్ సరైన విధానం కాదని ప్రజలు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఎంత జరుగుతున్న జిల్లా ఉన్నతాధికారి జిల్లాకే పరిమితం అవడం పై ప్రజల్లో పలు రకాల అనుమానాలకి దారితీస్తుంది...

# త్వరలో జగన్ రెడ్డికి కూడా అదే గతి పడుతుంది



- యాక్సెస్ ఎనర్జీ ఒప్పందంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్న పట్టాభిరామ్
- గత ప్రభుత్వం యూనిట్‌కు రూ.5.12కు ఒప్పందం
- తాము రూ.4.60కే కుదుర్చుకున్నామని వెల్లడి
- ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్ర ఖజానాకు రూ.2,719 కోట్ల ఆదా
- ప్రజాధనం ఆదా చేయడం జగన్‌కు నేరమా అని ప్రశ్న

వివరాలు 2లో..

### స్మితా సబర్వాల్ అంశంపై

## స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు

- స్మితా సబర్వాల్‌పై తమ ప్రభుత్వానికి కక్ష లేదన్న మంత్రి
- ఉద్యోగ సంఘాలపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ఆవేదనగా చూడాలన్న శ్రీధర్ బాబు
- పహల్గామ్ ఘటనకు బాధ్యత వహించి బీజేపీ నాయకులు పదవులు వీడాలన్న మంత్రి

వివరాలు 2లో..



ఐఏఎస్ అధికా రిణి స్మితా సబర్వాల్ విషయంలో తెలం గాణ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్న ఆరోపణలను మంత్రి శ్రీధర్ బాబు ఖండించారు. "అధికా రులు ఎవరైనా కొన్ని నియమ నిబంధనలను అనుసరిం చాల్సి ఉంటుంది.

# రేవంత్ రెడ్డి గారూ, దొంగను దొంగలాగే చూస్తారు

- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణకు శాపమన్న కేటీఆర్
- అత్యంత అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శ
- రేవంత్ రెడ్డి వల్ల తెలంగాణ ప్రతిష్ట దెబ్బతింటోందని ఆవేదన



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ సంఘాల సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. "ఎక్కడకి వెళ్లినా దొంగలా చూస్తున్నారని ముఖ్యమంత్రి అంటున్నారు. మరి దొంగను దొంగలా కాకుండా ఎలా చూస్తారు? నోట్ల కట్టలతో దొరికిన దొంగను కచ్చితంగా దొంగ అనే అంటారు, దొంగలాగే చూస్తారు. ఒక విశ్వసనీయత లేని ఓటుకు నోటు దొంగను కాంగ్రెస్ అనే ఒక వెర్రి పార్టీ గుడ్డిగా నమ్మి ముఖ్యమంత్రిని చేసింది. కానీ దేశంలో మిగతా ఎవరూ నమ్మడం లేదు. మోసగాళ్లను, దొంగలను దొంగే అంటారు. చివరి రోజు వరకు నిన్ను అలాగే అంటారు.

వివరాలు 2లో..

### ఈయన పోతే చెప్పులు ఎత్తుకుపోయేవాడిలా

# చూస్తున్నారట

## రేవంత్ పై బండి సంజయ్ సెటైర్

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందన్న రేవంత్ రెడ్డి
- కుటుంబ పెద్దే నిస్సహాయత వ్యక్తం చేస్తే పరిస్థితి ఏమిటన్న బండి సంజయ్
- రాష్ట్రానికి రూ. 7 లక్షల కోట్ల అప్పు ఉందనే విషయం కాంగ్రెస్ కు ముందే తెలుసని వ్యాఖ్య

వివరాలు 2లో..



# దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి



- చంద్రబాబు, పవన్ కృషితో స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమన్న శ్రీదేవి
- అమరావతి 2.0 కింద 17 కీలక ప్రాజెక్టు సాకారమవుతున్నాయని వెల్లడి
- జగన్ పాలనలో అమరావతి విధ్వంసం, దోపిడీ జరిగిందని ఆరోపణ

:ఏపీ రాజధాని అమరా వతి దేశంలోనే అత్యుత్తమంగా రూపుది ద్దుకోనుందని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి ధీమా వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అమరావతి పునఃనిర్మాణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయని,

వివరాలు 2లో..



## గంటా శ్రీనివాస్, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు తప్పిన ప్రమాదం

- కృష్ణాపురంలో ఎంఎస్ఎంఈ పార్క్ శంకుస్థాపన సభా వేదిక కూలిన ఘటన
- ఫోటోల కోసం కార్యకర్తలు, స్థానికులు ఎగబడటంతో అపశ్రుతి
- మంత్రి, ఎమ్మెల్యే సురక్షితంగా బయటపడటంతో ఊపిరి పీల్చుకున్న వైనం

రాష్ట్ర చిన్న పరిశ్ర మల శాఖ మంత్రి కొండపల్లి శ్రీని వాస్, భీమిలి శాసన సభ్యుడు గంటా శ్రీనివాసరావు విశా ఖప ట్నం జిల్లాలో జరిగిన ఒక ప్రమాదంలో సురక్షితంగా బయట పడ్డారు. పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామంలో

వివరాలు 2లో..

### నేను చెప్పిందే నిజమైంది... రేవంత్ సీఎం పదవికి

# రాజీనామా చేయాలి

- రేవంత్ పాలనలో రాష్ట్ర ఆదాయం తగ్గి, మంత్రుల ఆదాయం పెరిగిందని ఆరోపణ
- హామీల నుంచి తప్పించుకునేందుకే సీఎం వ్యాఖ్యలని విమర్శ
- తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడాలని ప్రజలకు పిలుపు

వివరాలు 2లో..



# తెలంగాణలో ప్రయాణికులకు ఊరట.. ఆర్టీసీ సమ్మె వాయిదా

:తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) కార్మికులు తలపెట్టిన సమ్మె తాత్కాలికంగా వాయిదా పడింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) నేతలు జరిపిన చర్చలు సఫలం కావడంతో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. కార్మికుల డిమాండ్లు, సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. వివరాల్లోకి వెళితే, తమ దీర్ఘకాలిక డిమాండ్ల సాధన కోసం టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు ఇటీవల సమ్మెకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. మే 6వ తేదీ అర్ధరాత్రి వరకు ప్రభుత్వం నుంచి చర్చలకు ఆహ్వానం అందకపోతే, మే 7వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని వారు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం నాడు కార్మికులు భారీ కవాతు నిర్వహించారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో ప్రభుత్వం చొరవ తీసుకుని జేఏసీ నేతలను చర్చలకు ఆహ్వానించింది. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో జేఏసీ నేతలు జరిపిన సమావేశంలో కార్మికుల సమస్యలు, డిమాండ్లపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా, ఉద్యోగుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కార మార్గాలను సూచించేందుకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులతో ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కమిటీలో నవీన్ మిట్టల్, లోకేశ్ద

కుమార్, కృష్ణభాస్కర్ సభ్యులుగా వ్యవహరిస్తారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ఈ కమిటీ చర్చలు జరిపి, వారం రోజుల్లోగా సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లభించడం, సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేయడంతో జేఏసీ నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. కమిటీ నివేదిక వచ్చే వరకు సమ్మెను వాయిదా వేస్తున్నట్లు వారు ప్రకటించారు. ప్రభుత్వ చర్యతో ఆర్టీసీ కార్మికులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.
.

# గాలి జనార్ధన్ రెడ్డి సహా దోషులందరికీ 7 ఏళ్ల జైలు శిక్ష

- మొదటి పేజి తరువాయి
ప్రక్రియ అనంతరం న్యాయస్థానం ఈ కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న గాలి జనార్దన్‌రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి (ఓఎంసీ ఎండీ), గాలి జనార్దన్‌రెడ్డి వ్యక్తిగత సహాయకుడు కె.మెఫజ్ అలీఖాన్, అప్పటి గనుల శాఖ డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌తో పాటు ఓఎంసీ కంపెనీని కూడా న్యాయస్థానం దోషులుగా నిర్ధారించింది. వీరందరికీ ఏడేళ్ల చొప్పున కఠిన కారాగార శిక్ష విధిస్తూ సీబీఐ కోర్టు తీర్పు చెప్పింది. మరోవైపు, ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ గనుల శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి న్యాయస్థానం ఊరట కల్పించింది. ఆమెతో పాటు అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి కృపానందంలను నిర్దోషులుగా ప్రకటిస్తూ సీబీఐ కోర్టు తీర్పును వెలువరించింది. వీరిపై మోపిన అభియోగాలు నిరూపితం కాలేదని న్యాయస్థానం పేర్కొన్నట్లు సమాచారం. ఈ కేసులో ఏ1గా బీవీ శ్రీనివాసరెడ్డి, ఏ2గా గాలి జనార్దన్‌రెడ్డి, ఏ3గా వీడీ రాజగోపాల్, ఏ4గా ఓఎంసీ కంపెనీ, ఏ7గా కె.మెఫజ్ అలీఖాన్ దోషులుగా తేలారు. కాగా, ఏ8గా ఉన్న కృపానందం, ఏ9గా ఉన్న సబితా ఇంద్రారెడ్డి నిర్దోషులుగా బయటపడ్డారు. ఈ కేసు విచారణ జరుగుతున్న సమయంలోనే ఏ5 నిందితుడిగా ఉన్న అటవీశాఖ అధికారి లింగారెడ్డి మరణించారు. ఇక, మరో నిందితురాలిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మిని (ఏ6) తెలంగాణ హైకోర్టు 2022లోనే ఈ కేసు నుంచి పూర్తిగా డిశ్చార్జ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

# గంటా శ్రీనివాస్, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు తప్పిన ప్రమాదం

- మొదటి పేజి తరువాయి
ఏర్పాటు చేసిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) పార్క్ శంకుస్థాపన కార్యక్రమం అనంతరం ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, కృష్ణాపురంలో రూ. 12.40 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఎంఎస్ఎంఈ పార్క్ పనులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఈరోజు శంకుస్థాపన చేశారు. కార్యక్రమం ముగిసిన తర్వాత, నాయకులతో ఫోటోలు దిగేందుకు కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో ఒక్కసారిగా వేదికపైకి దూసుకువచ్చారు. ఈ క్రమంలో అధిక సంఖ్యలో జనం రావడంతో భారం తట్టుకోలేక సభా వేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. అయితే, అదృష్టవశాత్తూ మంత్రి కొండపల్లి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడటంతో అధికారులు, పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు, ఈ ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుపై గంటా శ్రీనివాసరావు ఎక్స్ వేదికగా స్పందించారు. "పద్మనాభం మండలం కృష్ణాపురంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి ఈరోజు ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించాం. ఇది ఉత్తరాంధ్రలోనే మొదటి ఎంఎస్ఎంఈ పార్క్" అని ఆయన పేర్కొన్నారు. మొదటి దశలో 21.72 ఎకరాల్లో 163 ప్లాట్లను విభజించామని, మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 12.40 కోట్లు ఖర్చు చేస్తున్నామని గంటా వివరించారు. ఈ పార్క్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే వేలాది మంది గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంఎస్ఎంఈ పార్క్ శంకుస్థాపన కార్యక్రమం ముగిసిన అనంతరం, పాండ్రంగి వంతెన నిర్మాణ పనులను కూడా పరిశీలించినట్లు గంటా శ్రీనివాసరావు తన ఎక్స్ పోస్టులో తెలిపారు.

# త్వరలో జగన్ రెడ్డికి కూడా అదే గతి పడుతుంది

యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీ ఒప్పందం విషయంలో వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. గత ప్రభుత్వం కంటే తక్కువ ధరకే తాము ఒప్పందం కుదుర్చుకుని రాష్ట్ర ఖజానాకు రూ.2,719 కోట్లు ఆదా చేశామని ఆయన స్పష్టం చేశారు. జగన్ రెడ్డి బుద్ధి ఎలాంటిదో ప్రజలు తెలుసుకోవాలి.. వాస్తవాలను గ్రహించాలని అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం 2022 నవంబర్ 24న యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థతో యూనిట్‌కు రూ.5.12 చొప్పున ఒప్పందం కుదుర్చుకుందని, తాము అధికారంలోకి వచ్చాక దానిని యూనిట్‌కు రూ.4.60కే సవరించి, తద్వారా రూ.2,719 కోట్లు ఆదా చేశామని పట్టాభిరామ్ వివరించారు. వైసీపీ నేతలు తమ కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వారంతా 'జైల్‌మేట్స్' అని, మళ్లీ అక్కడికే వెళతారని వ్యాఖ్యానించారు.

యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీ ఒప్పందాలపై జగన్ రెడ్డి పకోడి ఛానెల్, కరపత్రికలో విషం చిమ్ముతూ అబద్దాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలపై భారం పడకుండా రూ. 2,719 కోట్లు తగ్గించడం జగన్ రెడ్డికి నేరమా? అని ప్రశ్నించారు. రకరకాల కుంభకోణాల్లో వైసీపీ నేతలు తిన్నదంతా బయటకు వస్తుందని.. జగన్ రెడ్డికి గతంలో ఆత్మగా వ్యవహరించిన వ్యక్తికి నేడు పట్టిన గతే జగన్ రెడ్డికి కూడా త్వరలో పడుతుంది.. వారందరూ త్వరలోనే జైల్లో సంతోషంగా కలుసుకొని కబుర్లు చెప్పుకోవచ్చని పట్టాభి ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఏపీఈఆర్సీ) ఆదేశాల మేరకే ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్లపై నిర్ణయాలు తీసుకుంటోందని పట్టాభిరామ్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం పాత విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను (పీపీఏ) రద్దు చేస్తూ జీవో ఇచ్చి, కేంద్రం అక్షింతలు వేశాక, పలు కంపెనీలు కోర్టుకెళ్లాయని గుర్తుచేశారు.
చివరికి, 2022 ఆగస్టులో పాత ఒప్పందాలను కొనసాగిస్తామని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసి, అదే ఏడాది నవంబర్‌లో యాక్సెస్ సంస్థతో ఏపీఈఆర్సీ నిర్ణయించిన రూ.5.12 ధరకే పీపీఏ కుదుర్చుకుందని ఆధారాలతో సహా వివరించారు. తాము యూనిట్ ధరను రూ.4.60కి తగ్గించి ఒప్పందం చేసుకుంటే వైసీపీ నేతలు ఎలా ప్రశ్నిస్తారని సవాల్ విసిరారు. ప్రస్తుత మార్కెట్ ధరల కంటే ఎక్కువ రేటుకు పీపీఏ చేసుకున్నామన్నది అవాస్తవమని, ఫర్మ్ అండ్ డిస్పాచబుల్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టుల ధరల కంటే తాము చేసుకున్న పీపీఏ రేటు తక్కువేనని స్పష్టం చేశారు. బ్యాటరీ స్టోరేజ్ బాధ్యత, ఖర్చు డెవలపర్‌దేనని ఏపీఈఆర్సీ తీర్పులో స్పష్టంగా ఉందని గుర్తుచేశారు.
గత ప్రభుత్వం 2022-23లో సాయంత్రం పీక్ అవర్స్‌లో యూనిట్‌ను రూ.11.78 వరకు, సగటున రూ.9.30కు కొనుగోలు చేసిందని, అలాంటిది తాము రూ.4.60కే ఒప్పందం చేసుకోవడం తప్పా అని నిలదీశారు. చంద్రబాబు రాష్ట్ర హితం కోసమే ఆలోచిస్తారని, ప్రజలపై భారం మోపకుండా పాలన చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పట్టాభిరామ్ పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి గారూ, దొంగను దొంగలాగే చూస్తారు

- మొదటి పేజి తరువాయి
కాంగ్రెస్ పార్టీ దొంగ చేతికి తాళాలు ఇచ్చింది" అని తీవ్రంగా మండిపడ్డారు.

**ముఖ్యమంత్రి మాటలు శాపంగా మారాయి**

ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్తుకు శాపంగా పరిణమించాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు కేటీఆర్ నేడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యల వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు పీఆర్సీ, డీఏలు చెల్లించాలని కోరితే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ప్రజల ముందు ప్రతినాయకులుగా నిలబెట్టే ప్రయత్నం చేస్తారా అంటూ రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అడిగిన ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి అనుచితంగా మాట్లాడారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చాక వాటిలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగుల త్యాగాలు, వారి పోరాటం గురించి రేవంత్ రెడ్డికి ఇసుమంతైనా అవగాహన లేదని దుయ్యబట్టారు. 'ఫ్రీ జోన్ హైదరాబాద్' అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తీర్పు వస్తే, తెలంగాణ ఉద్యోగులు దానిని తీవ్రంగా వ్యతిరేకించారని, తెలంగాణ ఎన్జీవోలు అప్పట్లో గొప్ప ఉద్యమం నడిపారని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు చురుగ్గా పాల్గొని రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించారని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత, దేశంలో మరెక్కడా లేని విధంగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే తెలంగాణ ఉద్యోగుల వేతనాలు ఎక్కువగా ఉండాలన్న సంకల్పంతో కేసీఆర్ 73 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారని, ఒక ప్రత్యేక ఇంక్రిమెంట్ కూడా మంజూరు చేశారని తెలిపారు. ఉద్యోగులే ఉద్యమకారులై, పెన్ డౌన్ చేసి, సకల జనుల సమ్మెతో తెలంగాణ కోసం పోరాడారని, అలాంటి వారిని నేడు అవమానించడం తగదని హితవు పలికారు.
రాష్ట్ర ప్రజలకు, ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. "రేవంత్ రెడ్డి ఉద్యమ ద్రోహి, కానీ మేము ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకున్నాం. ఉద్యోగ సంఘాల నాయకులకు మంత్రి పదవులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చి కేసీఆర్ వారిని గౌరవించారు" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో చెప్పిన హామీలనే అడుగుతున్నారని, అవేమీ గొంతెమ్మ కోరికలు కావని అన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను పూర్తి చేసి, రెండు పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లిస్తామని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని వసతులు
అలాగే, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెండింగ్‌లో ఉన్న 3 డీఏలు తక్షణమే ఇస్తామని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ తెస్తామని, 317 జీవో రద్దు చేస్తామని, కొత్త పీఆర్సీ అమలు చేస్తామని చెప్పిన విషయాలను ఆయన ప్రస్తావించారు. ఈ హామీలను నెరవేర్చాలని కోరుతున్న ఉద్యోగులను ప్రజల దృష్టిలో దోషులుగా నిలబెట్టేందుకు కుట్ర జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ మెరుపుదాడులు

- మొదటి పేజి తరువాయి
మెరుపు దాడులు చేపట్టింది. భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా ఈ దాడిని నిర్వహించాయి. మిస్సైళ్లతో లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్ర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశాయి. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టింది. పూర్తి కచ్చితత్వంతో దాడులు చేసినట్లు పేర్కొంది. ఉద్రిక్త పరిస్థితులకు తావులేకుండా.. పాక్ సైనిక సదుపాయాలపై ఎక్కడా దాడులు చేపట్టలేదని భారత ప్రభుత్వం పేర్కొంది. దేశ వ్యాప్తంగా బుధవారం కేంద్ర ప్రభుత్వం మాక్ డ్రిల్స్ నిర్వహించనున్న వేళ ఈ దాడులు చేయడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆపరేషన్ సిందూర్‌పై పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం 'భారత్ మాతా కీ జై' పేరుతో పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. పహల్గాం దాడికి బాధ్యులను జవాబుదారీగా ఉంచేందుకు కట్టుబడి ఉన్నామని భారత్ వెల్లడించింది. దాడులకు సంబంధించి పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని రక్షణశాఖ ప్రకటించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. మెరుపు దాడులకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే దాడులు చేపట్టిన ప్రాంతాలకు సంబంధించిన వివరాలను భారత్ సైన్యం ఇంకా వెల్లడించలేదు. మరోవైపు భారత్‌లోని శ్రీనగర్, జమ్ము, అమృత్‌సర్, ధర్మశాల, లేహ్ విమానాశ్రయాలను భారత్ మూసివేసినట్లు సమాచారం.

**మెరుపు దాడులపై స్పందించిన పాక్ ప్రధాని**

మరోవైపు భారత్ దాడులను పాక్ సైన్యం ధ్రువీకరించింది. పాక్ డీజీ ఐఎస్‌పీఆర్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరీ స్పందించారు. పాక్‌లోని కొట్లీ, మురిడ్కే, బహవల్పూర్, ముజఫరాబాద్ ప్రాంతాల్లో ఈ దాడులు జరిగినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ముగ్గురు చనిపోయారని, 12 మందికి గాయాలైనట్లు పాక్ ఆర్మీ పేర్కొంది. సమయం చూసుకొని బదులుగా స్పందిస్తామని పేర్కొన్నారు. భారత్ తాత్కాలిక ఆనందాన్ని శాశ్వత దుఃఖంతో భర్తీ చేస్తామని అన్నారు. ఇండియన్ ఆర్మీ మెరుపు దాడులపై పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందించారు. "మోసపూరిత శత్రువు పాకిస్థాన్‌లోని 5 ప్రాంతాల్లో దాడులు జరిపింది. ఈ చర్యలకు పాకిస్థాన్ కచ్చితంగా బదులు తీర్చుకుంటుంది. ఈ సమయంలో పాక్ సైన్యం వెంట దేశమంతా నిలబడి ఉంది. శత్రువును ఎలా ఎదుర్కోవాలో పాకిస్థాన్, ఆర్మీకి తెలుసు. ప్రత్యర్థి దుష్ట ప్రణాళికలను ఎట్టి పరిస్థితుల్లోనూ నెరవేరనీయం" అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ దాడులను ఆయన యుద్ధ చర్యలను అని పేర్కొన్నారు. పాక్ ప్రధాని ప్రకటన తర్వాత.. సరిహద్దులోని పూంఛ్, రాజౌరి సెక్టార్లలో పాక్ సైన్యం కాల్పులు ప్రారంభించింది. దీంతో భారత్ సైతం కాల్పులు మొదలుపెట్టింది. ఎల్‌వోసీ వెంట ఇరు దేశాల సైనికుల కాల్పులతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దాడులు జరిగిన ప్రాంతాల్లో మురిడ్కే టెర్రరిస్టు గ్రూప్ లష్కరే తొయిబాకు హెడ్ క్వార్టర్స్‌గా ఉంది. ఇక పంజాబ్ ప్రావిన్స్‌లోని బహవల్పూర్‌లో మసూద్ అజార్ నేతృత్వంలోని జైష్ -ఎ- మహ్మద్ స్థావరం ఉంది.

## కార్మికులను విధుల్లోకి తీసుకోకుంటే 21 నుంచి నిరవధిక నిరాహార దీక్ష

- మొదటి పేజి తరువాయి
శిబిరంలో మంగళవారం ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆమె కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. ఈ నెల 20 నుంచి ఒప్పంద కార్మికులు చేపట్టనున్న సమ్మెకు కాంగ్రెస్ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ప్రాణత్యాగం చేసైనా కర్మాగారాన్ని కాపాడుకుంటామన్నారు. అదానీకి కట్టబెట్టేందుకే కర్మాగారాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు.

# నేను చెప్పిందే నిజమైంది... రేవంత్ సీఎం పదవికి రాజీనామా చేయాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డికి ఒక్క క్షణం కూడా ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదని, తక్షణమే పదవికి రాజీనామా చేసి ప్రజలకు
క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తాము మొదటి నుంచి చెబుతున్న విషయాలు ఇప్పుడు నిజమవుతున్నాయని అన్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి ఎలాంటి ఇబ్బంది లేకపోయినా, రేవంత్ రెడ్డి పరిపాలనలో పూర్తిగా విఫలమయ్యారని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ హయాంలో పెరిగిన రాష్ట్ర ఆదాయం, రేవంత్ పాలనలో తగ్గిపోయిందని, మంత్రుల ఆదాయం మాత్రం పెరిగిందని విమర్శించారు. రాష్ట్ర ఖజానాను లూటీ చేస్తూ ఢిల్లీకి తరలిస్తున్నారని, సీఎం పదవి కోసం మంత్రులు పోటీపడి సంపాదిస్తున్నారని ఆరోపించారు. హామీల అమలు నుంచి తప్పించుకోవడానికే రేవంత్ రెడ్డి దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని, ఆయన వ్యాఖ్యలు ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమేనని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి తెలంగాణ పరువును బజారున పడేశారని, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి తెలంగాణ పౌరుడిపై ఉందని అన్నారు.

# స్మితా సబర్వాల్ అంశంపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు

- మొదటి పేజి తరువాయి
స్మితా సబర్వాల్‌పై మాకు ఎలాంటి కక్ష లేదు" అని ఆయన స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలపై విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు అందిన విషయం తెలిసిందే.
రాష్ట్రంలో అందాల పోటీల నిర్వహణను ఉద్యోగుల సమస్యలతో ముడిపెట్టడం సరికాదన్నారు. "అందాల పోటీలు కేవలం సౌందర్యానికి సంబంధించినవి కావు. అవి వ్యక్తిత్వానికి సంబంధించినవి. తెలంగాణ ప్రతిష్ఠను ప్రపంచస్థాయిలో ఇనుమడింపజేయడానికే ఈ పోటీలు నిర్వహిస్తున్నాం" అని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం చేయడం లేదని బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై కూడా మంత్రి స్పందించారు. బీఆర్ఎస్ వ్యూహంలో భాగంగానే ఆమె మాట్లాడుతున్నారని అన్నారు. "కులగణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం చేయడం లేదంటే ఎవరు నమ్ముతారు? బీఆర్ఎస్ నేతలు ఎప్పటికీ మాకు రాజకీయ ప్రత్యర్థులే" అని పేర్కొన్నారు.
ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును గత బీఆర్ఎస్ ప్రభుత్వమే పెంచిందని, రిటైర్మెంట్ ప్రయోజనాలు వెంటనే ఇవ్వాల్సి వస్తుందనే ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. తమ ప్రభుత్వానికి రాష్ట్రాన్ని నడిపించే సత్తా ఉందో లేదో ప్రజలకు తెలుసని అన్నారు.

**రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి స్పందన**

ఉద్యోగ సంఘాల వైఖరిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశం కావడం, వాటిపై విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. తమ ముఖ్యమంత్రి ఏ విషయాన్నైనా ముక్కుసూటిగా మాట్లాడతారని, ఆయన వ్యాఖ్యలను ఆవేదనగా మాత్రమే పరిగణించాలని సూచించారు. ఉద్యోగుల డిమాండ్లను తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తుందని, హామీలు ఇచ్చే సమయంలోనే అన్ని అంచనాలను పరిగణనలోకి తీసుకున్నామని ఆయన భరోసా ఇచ్చారు.
పహల్గామ్ ఉగ్రదాడి ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ బీజేపీ నేతలు తమ పదవుల నుంచి తప్పుకోవాలని మంత్రి డిమాండ్ చేశారు. కానీ వారే తమను పదవి నుంచి దిగిపోవాలని చెప్పడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు హెలికాప్టర్ వినియోగించడంపై వస్తున్న విమర్శలను ప్రస్తావిస్తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వమే హెలికాప్టర్‌ను కొనుగోలు చేసిందని, సుదూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు సమయం, ఖర్చు ఆదా అవుతుందని, అవసరమైనప్పుడు వినియోగించడంలో తప్పులేదని అన్నారు. గత ప్రభుత్వం అడ్డగోలుగా ఖర్చులు చేసిందని ఆరోపించారు.

# ఈయన పోతే చెప్పులు ఎత్తుకుపోయేవాడిలా చూస్తున్నారట

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రానికి అప్పు పుట్టడం లేదని, బ్యాంకులు తమను దొంగల్లా చూస్తున్నాయంటూ సీఎం చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలా పచ్చి అబద్ధాలు చెప్పడం సరికాదని హితవు పలికారు. ఎల్లారెడ్డిపేటలో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్... రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని అన్నారు. ఢిల్లీ వెళితే ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు అపాయింట్‌మెంట్లు ఇవ్వలేదనడాన్ని ఆయన తోసిపుచ్చారు. ఈయన అప్పు కోసం వెళితే చెప్పులు ఎత్తుకెళ్లేవాడిలా చూస్తున్నారట... అది బహుశా కాంగ్రెస్ సంస్కృతేమోనని ఎద్దేవా చేశారు. ఇలాంటి వ్యాఖ్యలతో సీఎం రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చుతున్నారని విమర్శించారు. ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు ధైర్యం చెప్పాల్సిన ముఖ్యమంత్రే స్వయంగా రాష్ట్రం దివాళా తీసిందంటూ వారిలో భయాందోళనలు రేకెత్తించడం ఏమిటని సంజయ్ ప్రశ్నించారు. కుటుంబ పెద్దే ఇలా నిస్సహాయత వ్యక్తం చేస్తే పరిస్థితి ఏంటని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నడపలేమనే స్థితికి వచ్చిందని, చేతులెత్తేసిందని ఆయన ఆరోపించారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలను గాలికి వదిలేసినట్లుగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని అన్నారు. రాష్ట్రంపై రూ. 7 లక్షల కోట్ల అప్పు ఉందని ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీకి తెలుసని బండి సంజయ్ గుర్తుచేశారు. అప్పుల విషయం తెలిసి కూడా ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను దారుణంగా మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేమని సీఎం రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యల ద్వారా పరోక్షంగా అంగీకరించారని సంజయ్ వ్యాఖ్యానించారు. వృద్ధులకు రూ. 4 వేల పింఛన్, మహిళలకు నెలకు రూ. 2,500, తులం బంగారం, నిరుద్యోగులకు రూ. 4 వేల భృతి, విద్యార్థులకు రూ. 5 లక్షల భరోసా వంటి హామీలన్నీ ఉత్తమాటలేనని ఇప్పుడు తేలిపోయిందని ఆయన పేర్కొన్నారు.

# దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి

- మొదటి పేజి తరువాయి
ఎప్రపంచానికి ధీటైన రాజధాని నిర్మాణానికి ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ రూ.49 వేల కోట్ల విలువైన 74 పనులకు శంకుస్థాపన చేయడం, కేంద్ర ప్రభుత్వం అమరావతి పునఃనిర్మాణానికి సంపూర్ణ మద్దతు ప్రకటించడం రాష్ట్ర అభివృద్ధికి శుభపరిణామమని శ్రీదేవి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కలిసికట్టుగా ఈ పనులు పూర్తి చేయాలని ప్రధాని సూచించారని గుర్తుచేశారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కృషి కూడా అమరావతి నిర్మాణంలో కీలకమని ప్రశంసించారు.
గత వైసీపీ ప్రభుత్వంపై శ్రీదేవి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "జగన్మోహన్ రెడ్డి తన పాలనలో అమరావతిని ధ్వంసం చేసి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. 'మాట తప్పను, మడమ తిప్పను' అని చెప్పి అమరావతి విషయంలో మాట మార్చారు" అని ఆరోపించారు. మద్యం కుంభకోణాలతో రాష్ట్రాన్ని దోచుకున్నారని, రుషికొండపై అనవసర వ్యయం చేశారని ధ్వజమెత్తారు. దళిత రాజధానిగా రూపుదిద్దుకోవాల్సిన అమరావతిని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. "అమరావతి 2.0 కింద 17 కీలక ప్రాజెక్టులకు నిధులు మంజూరయ్యాయి. అసం పూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తిచేయడంతో పాటు, నూతన ఐకానిక్ భవనాలను నిర్మిస్తాం" అని శ్రీదేవి వివరించారు

# కులగణనా చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం సాహసోపేత నిర్ణయం.

● బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ మునిరాజు సంఘం గ్రామం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 6. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచడంతో పాటు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు.జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రజాభిప్రాయం మేరకు, సామాజిక సమరసతను దృష్టిలో ఉంచుకుని జనగణనలో భాగంగా కులగణన చేయాలని నిర్ణయించడం గొప్ప నిర్ణయమన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా అని విమర్శించారు. అధికారం లేనప్పుడు బీసీల పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందన్నారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుల గణన పేరుతో స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయన్నారు. దీన్ని రాజకీయ అస్త్రంగా వాడుకుని ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు. ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందన్నారు. అన్ని అగ్ర వర్ణ పేదలకు కూడా రిజర్వేషన్ లో ఇబ్బంది లేకుండా 10 శాతం రిజర్వేషన్ కల్పించి నిజమైన పేదలకు ప్రభుత్వం యొక్క ఫలాలు అందేలా కేంద్రం ప్రభుత్వం అన్ని రకాలుగా పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

# చెన్నకేశవస్వామి గ్రామ దేవతల జాతరకు విరాళం అందజేత.

● వలిగొండ జడ్పీటీసి వాకిటి పద్మ అనంతరెడ్డి విరాళాదాత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 6. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో చెన్నకేశవ స్వామి జాతర ఉత్సవాలకు వలిగొండ జడ్పీటిసి వాటికి పద్మ అనదర్ రెడ్డి 60 వేల 116 రూపాయలు గ్రామ పెద్దల సమక్షంలో బుర్రనరసింహ ఆధ్వర్యంలో అందజేసినారు.

మరియు గ్రామ పెద్దలు గ్రామదేవతల జాతర పండుగకు విరాళ దాతలు మైపాల్ రెడ్డి యాదిరెడ్డి సురేష్ శ్రీశైలం నరసింహ మధు వెంకటేశం శివ, ముత్యాలు మల్లారెడ్డి సాయిరెడ్డి నరసింహ, మచ్చగిరి నరసింహ నరసింహ వీరు విరాళం గ్రామదేవతలకు జాతరకు దాదాపు మీరు కలిసి 92,000 అందజేసినారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు గ్రామ దేవతల పండుగ కమిటీ సభ్యులు రాష్ట్ర నాయకులు మండల నాయకులు సీఎన్ రెడ్డి మరియు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ బండారు నరసింహారెడ్డి మరియు గ్రామ శాఖ కమిటీ సభ్యులు మరియు ఆవుల స్వామి కనకాచారి బండి రవి ఆవుల బిక్షం దాసు పాల్గొన్నారుల

## ఘనంగా ముద్దసాని కిరణ్ రెడ్డి 42వ జన్మదిన వేడుకలు.

● డైమండ్ యూత్ ముద్దసాని యువసేన సభ్యుల సమక్షంలో కేక్ కటింగ్.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 6. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాలక గ్రామానికి చెందిన మండల నాయకులు మాజీ మచ్చగిరిగుట్ట చైర్మన్,గ్రామం మాజీ సర్పంచ్ తనయులు మరియు గ్రామ అభివృద్ధి ప్రదాత ముద్దసాని కిరణ్ రెడ్డి 42వ జన్మదిన వేడుకలు గ్రామంలోని అభిమానులు డైమండ్ యూత్ సభ్యులు అధ్యక్షులు జాడిగే స్వామి మరియు కమిటీ సభ్యుల సమక్షంలో మొగిలిపాక గ్రామం నుండి వలిగొండ మండల కేంద్రంలో బైకు ర్యాలీ నిర్వహిస్తూ ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్లి పేషెంట్లకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించి,రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర ముద్దసాని కిరణ్ రెడ్డి 42వ జన్మదిన వేడుకల కేక్ కటింగ్ చేసి పండ్లు సీట్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి,పట్టణ అధ్యక్షులు అప్రోచ్,మొగిలి పాక మాజీ ఎంపిటిసి రమేష్,మరియు అభిమానులు టిఆర్ఎస్ కార్యకర్తలు భారీ ఎత్తున జన్మదిన వేడుకలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ సంకల్ప ఫలితమే... బిజెపి కుల గణన నిర్ణయం.

● కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు కాసుల వెంకన్న గౌడ్.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 6. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో,

మీడియాతో మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఫలితమే, అతని సంకల్పమే దేశంలో జన గణన తో పాటు కుల గణన చేయాలని,భారత్ జూడో యాత్రలో సందర్భంగా రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు గ్రామాల్లో వివిధ కులాల గురించి కూలంకషంగా పరిశీలన జరిపారని అన్నారు, ఈ అంశాన్ని కూలంకషంగా అవగాహన చేసుకుని భారతదేశంలో కుల గణన అత్యంత ఆవశ్యకమని గుర్తించి తన సంకల్పాన్ని ప్రకటించారన్నారు. జన గణనతోపాటు కుల గణన జరుగుతే ఎవరి వాటా ఎంత ఉందో స్పష్టమవుతుందని పేర్కొన్నారని వెల్లడించారు. రాహుల్ గాంధీ సంకల్పం సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన తో తెలంగాణలో కుల గణన చేపట్టి విజయవంతమయ్యారని వివరించారు.

అసెంబ్లీలో చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపజేసి పార్లమెంట్లో సైతం దీనిని ఆమోదించాలని కేంద్రానికి పంపినట్టు తెలిపారు.

అలాగే దేశవ్యాప్తంగా అన్ని పార్టీలను, బీసీ సంఘాలను కూడగట్టి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. దీనిని గమనించిన బిజెపి ప్రభుత్వం కుల గణన విషయాన్ని పక్కన పెడితే ప్రజలు ఊరుకోరనీ, తమ పరిస్థితి ఘోరంగా ఉంటుందని భావించి తప్పనిసరి పరిస్థితుల్లో ఈరోజు జన గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. తమ అగ్రనేత రాహుల్ గాంధీ సంకల్పానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా నిర్ణయం చేసినందుకు బిజెపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వెల్లడించారు. జన గణనలో కుల గణన చేస్తామని చెప్పామని దాన్ని చేసి చూపించామని అన్నారు. దీనికి ప్రధాన కారకులైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి,లకు కృతజ్ఞతలు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులుగా బీసీలకు అవకాశం ఇవ్వాలి.

● మాజీ ఎంపిటిసి నాగారం వంగాల అశోక్ గౌడ్.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 6. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీటీసీ వంగాల అశోక్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ, గత 27 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని కి సేవ చేస్తూ ఉన్నానని.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ బోనగిరి నియోజకవర్గంలో ఎవరు ఎమ్మెల్యేగా పోటీ చేసిన వారికి పూర్తిగా మద్దతు తెలుపుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసినానని గతంలో కీర్తిశేషులు ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి మంత్రివర్యులు గా ఉన్నప్పటీ నుండి పార్టీకి బలోపేతానికి అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించినానని, ప్రతి మీటింగుకు కార్యకర్తలను పోగుచేసి తీసుకో వెళ్లి విజయవంతం చేసిన దాఖలాలు అనేకంగా ఉన్నాయని,ఎదుటి పార్టీ వాళ్లు అనేకసార్లు పార్టీ మారాలని ఒత్తిడి చేసిన కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్న వ్యక్తిని అని,ఈ మధ్యనే చాలామంది పార్టీలు మారుతూ వస్తున్నారు, వారి స్వార్థం కోసం అవకాశవాదులు పార్టీ మారి ముందు వరుసలో ఉంటున్నారు,సీనియర్ నాయకులను కార్యకర్తలను వెనక్కి నెట్టివేస్తున్నారు,ఇది మండల ప్రజలు కార్యకర్తలు గమనించాలని ఇలాంటి వారికి అధిష్టానం నాయకత్వం పార్టీ పదవుల అవకాశము ఇవ్వవద్దని,ఇలాంటి వాళ్లు వస్తూ ఉంటారు,పోతూ ఉంటారు, వాళ్ళని దృష్టిలో పెట్టుకొని పార్టీకి నిక్కచ్చిగా పనిచేసే కార్యకర్తను గమనించి అధిష్టానం వారికే పదవులు ఇవ్వాలని వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నాకు అవకాశము అధిష్టానం ఇస్తే ఎలాంటి స్వార్థం లేకుండా పార్టీ బలోపేతం కోసం అందరిని కలుపుకొని పనిచేస్తూ పార్టీఎదుగుదలకు నా వంతు కృషి చేస్తానని ఈ అవకాశం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు అధిష్టానం మండల నాయకత్వం బీసీ బిడ్డగా నాకు మండల అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని పార్టీకినిరంతరం సేవ చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ను మండల నాయకులను కోరుతూ మాట్లాడినారు.

## వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే రివ్యూ నిర్వహణ.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 6. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ఈ రోజు వేముల కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాలతో ఆశాడే రివ్యూ నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. %చీజణ ాఎతీవవఅఅఅస్త్ర% మరియు గర్భిణీ స్త్రీల నమోదు ప్రభుత్వ దవాఖానలో డెలివరిలు జరుగవలెనని ఆదేశించారు మరియు ఎండా కాలంలో ప్రజలకు వడదెబ్బకు గురికాకుండా ఉండటానికి వారికి తగిన సూచనలు %ూ=ూ% పాకెట్స్ వారికి అందుబాటులో ఉంచాలని సూచించారు త్వరలో నిర్వహించే వయోజన టీబీ నివారణ టీకా ప్రాముఖ్యతను వివరించారు సంసిద్ధులుగా ఉండాలని సూచించారు. ఈ కార్రృమంలో వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవి గారు %జూస్త్రఅ% అనురాధ, %వీజూస్త్రవశీ%'%ం% రమేష్, ప్రవీణ్, సూపర్వైజర్ రేణుక, %ూచీవీ% లు, హెల్త్ అసిస్టెంట్ లు మరియు ఆశాలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసమే టీడబ్ల్యూజెఎఫ్.

● టిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ రెడ్డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 06, వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎల్లవేళలా ముందుంటుందని రాష్ట్ర కార్యదర్శి అనిల్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తృతీయ మహాసభల ను పురస్కరించుకొని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యదర్శి అనిల్ రెడ్డి ప్రారంభించి జర్నలిస్టులకు సభ్యత్వం రసీదులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులు, అలాగే ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అందులో భాగంగానే టిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల భద్రాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అర్హత కలిగిన వారందరికీ ఇంటి స్థలాలతో పాటు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని ర్యాలీగా వెళ్లి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా జర్నలిస్టుల సమస్యల తరపున పోరాడుతున్నది ఏకైక జర్నలిస్ట్స్ యూనియన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మాత్రమే అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారమయ్యేందుకు నిరంతరం ఫెడరేషన్ పనిచేస్తుందన్నారు. త్వరలో జరగబోయే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తృతీయ జిల్లా మహా సభలకు జర్నలిస్టులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రామిశెట్టి సైదయ్య, సంఘం సభ్యులు ఎస్ కే జాఫర్, నేరేళ్ళకుంట సుధాకర్, ఎస్. వెంకటేశ్వర్లు, బొగ్గుల శివ నాగిరెడ్డి, ఎండి పాషా, కుంజా వెంకటేష్, బానవత్ నాగు, ఆకుల శివ, తేజవత్ వెంకటేశ్వర్లు, కొదుమూరి సత్యనారాయణ, కంచర్ల కృష్ణ ప్రసాద్, నూరే రబ్బానీ, తాళ్ళూరి రాందాస్, గుర్రం సురేష్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ అదుపులో సింగరేణి మెయిన్ వర్క్ షాప్ డ్రైవర్ అన్న బోయిన రాజేశ్వరరావు

● రాజేశ్వరరావు ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ డిఎస్పి వై రమేష్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 06, కొత్తగూడెం:ఏసీబీ అదుపులో సింగరేణి మెయిన్ వర్క్ షాప్ డ్రైవర్ అన్న బోయిన రాజేశ్వరరావు ఉద్యోగాలు ఇప్పిస్తానని మెడికల్ అన్ ఫిట్ చేయిస్తానని,బదిలీలు చేయిస్తానని రూపాయలు 50 లక్షలు వసూళ్ల.ఆయనతో పాటు మరో బృందంగా ఏర్పడి అక్రమాలకు పాల్పడుతున్నట్టు సమాచారం కొత్తగూడెంలో రాజేశ్వరరావు ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ డిఎస్పి వై.రమేష్....

# పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఘట్టం.

**ఎదురుకాళ్ళతో కవలలు ఉన్న గర్భిణీ మహిళకు నార్మల్ డెలివరీ చేసిన వైద్య సిబ్బంది.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 06, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక అపూర్వ ఘట్టం చోటుచేసుకుంది. పాల్వంచ వైద్య సిబ్బంది ఎంతో నేర్పుతో ఎదురుకాళ్ళతో కవల పిల్లలు ఉన్న గర్భిణీకి నార్మల్ డెలివరీ చేసి తమ సత్తా చాటారు. ఇంటర్నేషనల్ మిడ్ వైఫరీ (మంత్రసాని) దినోత్సవం రోజున ఇంత క్లిష్టమైన డెలివరీ చేయటం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని కాన్పు చేసిన మెడ్ వైఫ్ వేమూరు సుజాత తెలిపారు. వివరాల్లోకి వెళ్తే, పాల్వంచ మండలం రేపల్లెవాడకి చెందిన జూపల్లి పల్లవి అనే గర్భిణీ తన రెండవ కాన్పు కోసం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి రాగా వైద్యులు పరీక్షించి కవల పిల్లలున్నారని చెప్పి తగు జాగ్రత్తలు తెలిపారు. అలాగే సుఖ ప్రసవం కోసం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో కొన్ని వ్యాయామాలు చేయించి శిక్షణ ఇచ్చారు. తరచుగా వైద్య సిబ్బంది చెప్పిన వ్యాయామాలు చేస్తూ, వారు ఇచ్చిన సూచనలు పాటించిన పల్లవికి నేటి ఉదయం నార్మల్ డెలివరీ ద్వారా ఇద్దరు పండంటి మగ బిడ్డలకు జన్మనిచ్చింది. తల్లి మరియు ఇద్దరు మగ బిడ్డలు క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. ఇటువంటి క్లిష్టమైన పరిస్థితుల్లో ఎదురుకాళ్ళతో కవలలు ఉన్న గర్భిణీ మహిళకు నార్మల్ డెలివరీ చేయడం చాలా కష్టతరం పైగా ప్రైవేటు ఆసుపత్రుల్లో అయితే ఆపరేషన్ తప్పనిసరి. హైదరాబాద్ వంటి నగరాల్లో కనీసం లక్షన్నర నుండి రెండు లక్షలు వరకు ఖర్చు అవుతుంది. కానీ ముందు నుంచే వ్యాయామం చేయించి తగు సూచనలు ఇవ్వడం ద్వారా ఇటువంటి సుఖప్రసవం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లో సాధ్యమైంది.తన నైపుణ్యంతో గర్భిణీ స్త్రీల పట్ల అంకిత భావంతో సుఖ ప్రసవం చేసిన వేమూరి సుజాత మరియు ఇతర మిడ్ వైఫ్ లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, తదితరులు అభినందించారు. ఇదే స్ఫూర్తితో కోత లేకుండా నార్మల్ డెలివరీ ప్రోత్సహించడానికి గర్భిణీలకు వ్యాయామం మరియు సూచనలు చేయాలని వారు కోరారు.



# జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వారం లోగా ఇంకుడు గుంతల నిర్మాణాలు పూర్తి చేయాలి..

- పది ఎకరాలకు ఒక ఫామ్ పాండ్ తప్పనిసరి..
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా త్వరితగతిన రూపొందించాలి...
- టెలి కాన్ఫరెన్స్ లో అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), మే 06,**జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటి లో ఇంకుడు గుంతల నిర్మాణాలు వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో పురోగతిలో ఉన్న ఇంకుడు గుంతల నిర్మాణం, పామ్ పౌండ్స్ నిర్మాణాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా ల పై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తాసిల్దార్ లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు మరియు సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, వసతి గృహాలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు తదితర అన్ని కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు నిర్మాణాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. ప్రతి ఎకరానికి ఐదు ఇంకుడు గుంతలు అర ఎకరానికి మూడు ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైతే వర్షం నీరు నిలువ ఉంటాయో గుర్తించి అటువంటి చోట ఎక్కువ ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. వర్షాకాలం లో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేలా ఇంకుడు గుంతల నిర్మాణాలు ఉండాలన్నారు. అయినా ఇంకుడు గుంతల నిర్మాణాలను లను పంచాయతీ సెక్రటరీలు జల్ సెంచెయ్ జన్ భాగీ దారి పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. జెల్ స%శీ%చెయ్ జన్ భాగీదారి లో దేశంలోనే మొదటి స్థానంలో జిల్లాను నిలపాలని అధికారులు ఆదేశించారు.

వచ్చేవారం నుండి వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని వ్యవసాయానికి యోగ్యమైన భూముల్లో నీటి కుంటల నిర్మాణానికి మార్కింగ్ పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మూడున్నర లక్షల ఎకరాల సాగు భూమి ఉన్నదని దానిలో పదో వంతు 34 వేల నీటి కుంటలు త్రవ్వకాలు చేపట్టాలని, 10 ఎకరాలకు ఒక నీటి కుంట తప్పనిసరిగా ఉండాల్సిందే అని కలెక్టర్ చెప్పారు. ఉపాధి హామీ సిబ్బంది మరియు వ్యవసాయ అధికారులు సమన్వయంతో నీటికుంటలకు మార్కింగ్ పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నీటి కుంటల నిర్మాణం చేపడతామని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా నీటి కుంటల ఆవశ్యకత పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నీటి గుంటలో నిర్మించడం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని చేపల పెంపకం చేపట్టవచ్చని తెలియజేయాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా మునగ సాగు గురించి అవగాహన కల్పించాలన్నారు. మునగ సాగు చేసి విజయం సాధించిన రైతుల గురించి చెప్పాలన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా రూపకల్పన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంతకం చేసిన జాబితాను ప్రతిరోజు వార్డు, గ్రామ మరియు మండల స్థాయి నివేదికలను అందించాలన్నారు. పూర్తి అయిన జాబితాలను ఇన్చార్జి మంత్రి అనుమతి కొరకు ప్రతిరోజు పంపించాలని అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు.

# కొత్తగూడెంలో ఏసీబీ దాడులు.

- సింగరేణి డ్రైవర్ రాజేశ్వరరావు అరెస్టు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 06,**ఉద్యోగాలు ఇప్పిస్తానని, మెడికల్ అన్ ఫిట్ చేయిస్తానని, బదిలీలు చేయిస్తానని చెప్పి ప్రజలను మోసం చేసిన సంఘటన కొత్తగూడెంలో సంచలనంగా మారింది. సింగరేణి మెయిన్ వర్క్ షాప్ లో డ్రైవర్ గా పనిచేస్తున్న అన్న బోయిన రాజేశ్వరరావు పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

రాజేశ్వర రావు ప్రజల నుంచి రూ.50 లక్షల వరకు వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. ఇతనితో పాటు మరో బృందం ఏర్పడి అక్రమాలకు పాల్పడుతున్నట్టు సమాచారం. ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ నేతృత్వంలో జరిపిన దర్యాప్తులో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో మరికొంత మంది పేర్లు బయటపడే అవకాశం ఉన్నట్లు సమాచారం. సంఘటన పై ఏసీబీ మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తోంది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో నైపుణ్యాభివృద్ధి కొత్త కోర్సులతో దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్లు ప్రారంభం.









**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ, ప్రతినిధి, ( సాయి కౌశిక్),**ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో 2025-26 సంవత్సరానికి గాను డిగ్రీలో అడ్మిషన్లు పొందుట కొరకు దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్లు ప్రారంభమైనవి అని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల గత సంవత్సరం నాక్ "ఏ"గ్రేడ్ తో పాటుగా అటానమస్ హెూదా పొందిన జిల్లాలోనే ఏకైక కళాశాల అని ఆమె తెలిపారు. కళాశాలలో సాంప్రదాయ కోర్సులు అయినటువంటి బిఏ బీకాం బీఎస్సీ బీఎస్సీ లైఫ్ సైన్స్ వంటి వాటితో పాటుగా ఈ సంవత్సరం నైపుణ్య అభివృద్ధి కొత్త కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగిందని దానిలో భాగంగా బీకాంలో ఈ కామర్స్ ఆపరేషన్స్, బిఏ లో కంటెంట్ మరియు క్రియేటివ్ రైటింగ్, బిఎస్సి లో హెల్త్ కేర్ మేనేజ్మెంట్ అండ్ ఫార్మాసిటికల్ మ్యానుఫ్యాక్చరింగ్ మరియు క్వాలిటీ వంటి కోర్సులను ఈ సంవత్సరము కొత్తగా ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కోర్సులను గౌరవ కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ శ్రీ దేవసేన ఐఏఎస్ ఆదేశానుసారం ఈ సంవత్సరం ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె స్పష్టం చేశారు. ఈ కొత్త కోర్సులకు ఫీజులను ప్రభుత్వం భరిస్తుందని విద్యార్థులు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ఈ కొత్త కోర్సుల ద్వారా విద్యార్థుల్లో మంచి నైపుణ్యాభివృద్ధి సాధించటంతో పాటుగా ఉపాధి అవకాశాలు కూడా ఎక్కువగా లభిస్తాయని అన్నారు. అదేవిధంగా కళాశాలలో ఎన్ సి సి యూనిట్ మరియు ఎన్ఎస్ఎస్ లో రెండు యూనిట్లు ఉన్నాయని విద్యార్థులు ఎన్సిసిలో ఎన్ఎస్ఎస్ లో జాయిన్ అయిన తర్వాత వారి ప్రతిభను బట్టి సర్టిఫికెట్ పొందిన తర్వాత వారికి ఉద్యోగ ఉద్యోగాలలో మంచి వెయిటేజ్ లభిస్తుందని తెలియజేశారు. కళాశాలలో అనుభవజ్ఞులైనటువంటి పీహెచ్డీ నెట్ సెట్ అర్హతలు కలిగినటువంటి అధ్యాపక బృందము కలిగి ఉన్నామని అన్నారు. విశాలమైనటువంటి తరగతి గదులు, మంచి క్రీడా ప్రాంగణము, పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంతో పాటు,ప్రతి క్లాసులో స్మార్ట్ బోర్డ్ గ్రీన్ బోర్డుతో పాఠాలను చెప్పడం జరుగుతుందని, అదేవిధంగా కళాశాలలో 30 లక్షల విలువ చేస్తే కంప్యూటర్ ల్యాబ్,అధునాతన సౌకర్యాలు కలిగినటువంటి కళాశాల డిజిటల్ లైబ్రరీ, ఆర్వో వాటర్ ప్లాంట్, విశాలమైనటువంటి సెమినార్ హాలు కలిగి ఉందని స్పష్టం చేశారు. వివిధ రకాల ఎక్విప్మెంట్ కలిగిన సైన్స్ ప్రయోగశాలు కూడా కలిగి ఉన్నామని తెలిపారు. ఈ సంవత్సరం కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు జాతీయస్థాయి లో యూనివర్సిటీ స్థాయిలో లాన్ టెన్నిస్ వాలీబాల్ మరియు కిక్ బాక్సింగ్ వంటి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం జిల్లా క్రీడా శాఖ నుండి కళాశాలకు దాదాపుగా మూడు లక్షల విలువ చేసేటువంటి క్రీడా సామాగ్రి జిల్లా కలెక్టర్ గారి చేతులమీదుగా అందుకోవడం జరిగిందని, ఈ సంవత్సరం రెండు లక్షల విలువ చేసే రైఫిల్ షూట్ పరికరాలను బాలబాలికల కోసం అందించడం జరుగుతుందని తెలిపారు, ఈ సంవత్సరము బాలికల కొరకు అన్ని వసతులతతో కూడినటువంటి చక్కని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవంతిని కూడా కళాశాలలోనే నిర్మించడం జరుగుతుందని ఇది చుట్టుపక్కల ఉన్నటువంటి పేద విద్యార్థులకు ముఖ్యంగా బాలికలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె తెలియజేశారు. ఇంత మంచి సౌకర్యాలు కలిగినటువంటి జిల్లాలోనే మొట్టమొదటి అటానమస్ మరియు ఏ గ్రేడ్ కళాశాల అయినటువంటి మన కళాశాలలో తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించడం కోసం తప్పనిసరిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ లోనే జాయిన్ చేయాలని ఆమె కోరారు. దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ఈనెల 21 వరకు చివరి గడువు కాబట్టి అందరూ కూడా తప్పనిసరిగా కళాశాలకు విచ్చేసి కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోటగిరి రాంబాబు సంప్రదించగలరని ఆమె కోరారు. అడ్మిషన్ల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ- 9247864403, దోస్త్ కోఆర్డినేటర్ కోటగిరి రాంబాబు- 9550836631.

# బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చుంచు నర్సయ్య మృతి పార్టీ కి తీరని లోటు.



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్.

యాదాద్రి భువనగిరి:-జిల్లా ఆత్మకూరు (యం) మండలం కోరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చుంచు నర్సయ్య గారు అనారోగ్య కారణంగా మరణించారు వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ కొరటికల్ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ గార్లు పరామర్శించి కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి గారి సహకారంతో 5000? రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోర బిక్షపతి, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు యాస ఇంద్రారెడ్డి, మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, బీఆరెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, మాజీ సర్పంచ్ కోడిమాల యాదగిరి గౌడ్, సెక్రెటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, బీఆరెస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు,కోరటికల్ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ చుంచు మల్లయ్య, మండల కార్యదర్శి సోలిపురం రామ్ రెడ్డి,బీఆరెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దారం ఆంజనేయులు గుప్తా, మాజీ సర్పంచ్ పెండం పురుషోత్తం, నాయకులు ఎరుకల రాములు గౌడ్, మహేశ్వర మధుసుధన్, నరకుడు బిందెల అంజయ్య, పల్సం నర్సయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య,బోడ చంద్రమౌళి జోగు స్వామి, మాజీ వార్డు సభ్యులు ఎలిమినేటి గోపాల్, చుంచు నర్సయ్య,నరుకుబిందెల అబ్బులు,వాకిటి సత్తిరెడ్డి, ఊదరి నర్సింగరావు, కుమ్మరకుంట్ల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రలను పరిశీలించిన డిఆర్ ఓ భుజంగరావు, ఎమ్మార్వో శ్రీకాంత్



**మే 06 ( సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ లోని వివిధ గ్రామాల కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని జిల్లా డిఅర్ ఓ భుజంగరావు ఆదేశించారు.

మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చేగుంట మండలం వడియారం గ్రామంలో పి ఎ సిఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డి ఆర్ ఓ, తాసిల్దార్ శ్రీకాంత్,సంబంధిత వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు.

అనంతరం ధాన్యం సేకరణ, ట్యాబ్ ఎంట్రీలు, కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి దాకా సేకరించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం సేకరించిన వెంటనే వాటి వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు మేరకు ధాన్యం తీసుకువచ్చిన రైతుల నుంచి నిబంధనల ప్రకారం తూకం వేయాలని ఆదేశించారు. ధాన్యం డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో పడేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ, చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్, ఏపీఎం, నర్సమ్మ, గిర్దావర్, జయ భారత రెడ్డి, సంతోష్ రావు, ఐకెపి సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# కార్బైడ్ రహిత మామిడి పండ్లను కొనుగోలు చేయాలి.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రోటరీ నగర్ లోని సహజ సిద్ధమైన మామిడి పండ్ల మార్కెట్ ను ప్రజలు వినియోగించుకోవాలి.
- రోటరీనగర్ మామిడి పండ్ల మార్కెట్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -06 :**వేసవికాలం వచ్చిందంటే పండ్లలో పలువురు మామిడికాయల వైపు చూస్తారు. రోటరీ నగర్ లోని కార్బోరహిత మామిడి పండ్ల మార్కెట్ ను వినియోగదారులు, రైతులు ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్, రోటరీనగర్ లో ఏర్పాటు చేసిన కార్బైడ్ రహిత మామిడి పండ్ల మార్కెట్ ను సందర్శించారు. స్టాల్ లో ఉంచిన పలు రకాల జాతుల మామిడి పండ్లను పరిశీలించారు. స్టాల్ నిర్వాహకులు రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. బయట మార్కెట్ లో పక్వానికి రాకముందే కార్బైట్ వేసి మగ్గబెట్టి, రసాయనాలలో కాయలు పండించి విక్రయిస్తున్నారని, ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ఇక్కడ కార్బైడ్ రహిత పండ్లు అమ్ముకునే మార్కెట్ సౌకర్యం కల్పించినందుకు రైతులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ సహజ సిద్ధంగా మాగిన మామిడి పండ్లు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని, ప్రస్తుత కాలంలో రసాయనాలు, మందులు, కార్బైడ్ వాడకంతో అనేక రకాల వ్యాధులు అల్సర్, క్యాన్సర్ కాలేయ, మూత్రపిండ వ్యాధులు గురైవుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం మామిడి పండ్లను సహజ పద్ధతిలో మాగించిన పండ్లను విక్రయించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు.

మామిడి రైతు బజార్ లో రైతులు అందరికీ ఆరోగ్యాన్ని ఇచ్చే కార్బైడ్ రహిత మామిడి పండ్లను విక్రయించడానికి బంగినపల్లి, హిమాయత్, చిన్న రసాలు, పంచదార రసాలు, ముంత మామిడి రకాలు, పచ్చడి కాయలు కూడా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ వివరించారు.

ఖమ్మం నగరం రోటరీ నగర్ లోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో 30 పైగా స్టాళ్లతో మామిడి పండ్ల మార్కెట్ ను నూతనంగా ఏర్పాటు చేశామని, స్టాల్ లలో రైతులు పండ్ల అమ్మకం చేపట్టారని, రైతులు ఎక్కువ సంఖ్యలో విచ్చేసి మొత్తం స్టాల్ లు నిండుగా పండ్ల వ్యాపారం జరిగేలా చూస్తున్నామని తెలిపారు. ఖమ్మం పరిసర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మామిడి రైతులు ఇక్కడికి విచ్చేసి పండ్లు విక్రయించుకుంటారని కలెక్టర్ తెలిపారు. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ అందుబాటులోకి వచ్చిందని, దళారులు లేకపోవడంతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, వినియోగదారులకు సహజ సిద్ధంగా పండించిన కార్బైడ్ రహిత మామిడి పండ్లు అందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

మామిడి పండ్ల మార్కెట్ మాత్రమే కాకుండా మామిడి సీజన్ ముగిసిన తర్వాత వివిధ సీజన్లలో వచ్చే ప్రత్యేకమైన పండ్లు జామ, సీతాఫలం, బొప్పాయి వంటివి రైతులు నేరుగా వచ్చి ఇక్కడ విక్రయించేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్, హార్టికల్చర్ అధికారిణి అనితశ్రీ, అధికారులు,

తదితరులు పాల్గొన్నారు.



# 14 మంది అసిస్టెంట్ ఇంజినీర్ లకు మండలాల కేటాయింపు పూర్తి......

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- హౌజింగ్ శాఖ పరిధిలో నూతనంగా విధుల్లో చేరిన 14 మంది ఏఈ లు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -6:** హౌజింగ్ శాఖ బలోపేతం చేస్తూ ఔట్ సోర్సింగ్ పద్ధతిన ఖమ్మం జిల్లాకు ప్రభుత్వం కేటాయించిన 14 మంది అసిస్టెంట్ ఇంజినీర్ లకు మండలాల కేటాయింపు చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు తెలంగాణ స్టేట్ హౌజింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, ఖమ్మం విభాగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అసిస్టెంట్ ఇంజనీర్లను కేటాయించిందని కలెక్టర్ తెలిపారు.

మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నూతన ఏఇ లు కలెక్టర్ ని కలిశారు. ఈ సందర్భంగా కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.

కామేపల్లి మండలానికి డి. నగేష్, నేలకొండపల్లి మండలానికి వి. లింగా, రఘునాధపాలెం మండలానికి జి. పుష్ప, చింతకాని మండలానికి టి. సుప్రియ, తల్లాడ మండలానికి షేక్ అస్మా, ఏన్కూరు మండలానికి బి. స్నేహ, కల్లూరు మండలానికి ఎన్. సాయి పవన్, వేంసూరు మండలానికి ఎం. శ్రీనివాస్, ముదిగొండ మండలానికి బి. సతీష్, ఎర్రుపాలెం మండలానికి పి. గోపి, సత్తుపల్లి మండలానికి వి. పవన్ కళ్యాణ్, పెనుబల్లి మండలానికి వై. కమల్ ప్రసాద్, కూసుమంచి మండలానికి ఏ. రవి, తిరుమలాయపాలెం మండలానికి కే. మిథున్ కుమార్ అసిస్టెంట్ ఇంజనీర్లను కలెక్టర్ కేటాయించారు.

అసిస్టెంట్ ఇంజనీర్లు సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు వెంటనే రిపోర్ట్ చేయాలని, అసిస్టెంట్ ఇంజనీర్లకు ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతలు అప్పగించాలని, వారి పనితీరు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా హౌజింగ్ ఇఇ భూక్యా శ్రీనివాస్, డిఇ లు, తదితరులు ఉన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలి.



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**

తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిరుద్యోగుల కోసం ఉపాధి అవకాశం పెంచడానికి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు.

మంగళవారం జిల్లా కేంద్రంలోని టీజేయు కార్యాలయంలో జర్నలిస్టు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ, ఎలాంటి జీతభత్యాలు లేకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తున్నారని గుర్తుచేశారు. జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమం లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర నాయకులు సుక్క అశోక్,జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ల

## సాంకేతిక శిక్షణ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం ....

- జిల్లా సంక్షేమ అధికారి రాం గోపాల్ రెడ్డి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -6:**

మే 18 లోగా మహిళా సాంకేతిక శిక్షణ సంస్థలో కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కోర్సులలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

అనాథలు, నిరాశ్రయులైన ఆడపిల్లలు, అక్రమ రవాణాకు గురైన బాధితులు, బాలల సదనం, మహిళ సంస్థల్లో ఆశ్రయం పొందిన బాలికలు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని, పదవ తరగతి పాసైన బాలిక అభ్యర్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాయని వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తుతో పాటు జత చేసి, జిల్లా కలెక్టరేట్ లోని మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో మే 18 లోగా అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మే 8న జాబ్ మేళా నిర్వహణ ....

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -6:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 8న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎం.ఆర్.ఎఫ్. కంపెనీ లో మెకానిక్ ఆపరేటర్ గా సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో పని చేయుటకు ఆసక్తి, అర్హత గల 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు, 8వ, 9వ, 10వ తరగతి నుండి 12 వ తరగతి అర్హత, ఐ.టి.ఐ. అర్హత గల వారు అర్హులనీ, ఎంపికైన వారికి వేతనం 17 వేల 500 రూపాయలు ఉంటుందని అన్నారు.

మొత్తం 550 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు.

# చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం....



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- తాలు, తరుగు పేరిట కోతలు పెట్టి రైతులకు ఇబ్బందులు సృష్టించవద్దు
- ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్యాడీ క్లీనర్లు తప్పనిసరిగా ఉండాలి
- కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా వాహనాలు హమాలీల కొరత రాకుండా చర్యలు చేపట్టాలి
- ఖమ్మం రూరల్ మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/గుదిమళ్ళ మే-06:** రైతులు ఆందోళన చెందవద్దని, పండించిన నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వ మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ళ గ్రామంలో ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడి, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సెంటర్ లో ధాన్యం శుభ్రపరిచే యంత్రంతో పాటు, మరికొందరు రైతులు ట్రాక్టర్ కు అమర్చిన ఫ్యాన్స్ ద్వారా వడ్లను శుభ్రపర్చిచే విధానం కలెక్టర్ పరిశీలించారు. రైతులు స్వచ్ఛందంగా ఇంత నాణ్యమైన వడ్లలను తీసుకువచ్చారని, తాలు, తరుగు పేరుతో ఏలాంటి కోత విధించకూడదని సెంటర్ నిర్వాకులకు కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెరిగిందని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ధాన్యం నాణ్యత ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎఫ్.ఏ.క్యూ. ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తామని అన్నారు.

గత వాన కాలం ఎటువంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని, అదేవిధంగా యాసంగి పంట కొనుగోలుకు పట్టిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, అవసరమైన హమాలీలను అదనంగా రప్పించామని, అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.

వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాలు, ధాన్యం నష్టం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

రైతులకు అవరోధాలు లేకుండా, సాఫీగా కొనుగోలు ప్రక్రియ కొనసాగేందుకు, నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని, నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు.

ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని సూచించారు. రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు.

అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# అక్షరాస్యత పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు......



- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- పాఠశాలలో అధికంగా ఉన్న ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు కేటాయించాలి
- విద్యార్థుల సంఖ్య పెంచేలా పకడ్బందీగా బడి బాట కార్యక్రమం నిర్వహించాలి
- కలెక్టరేట్ లో అడల్ట్ ఎడ్యుకేషన్, ఎడ్యుకేషన్ పై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -6:**

అక్షరాస్యత పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.

మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్య, వయోజన విద్య లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, నిరక్షరాస్యత తొలగించే దిశగా ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం రావాలని కేంద్ర ప్రభుత్వం న్యూ ఇండియా లిటీరసి ప్రోగ్రాం ను ప్రవేశపెట్టిందని అన్నారు. జిల్లాలో 50 వేలకు పైగా ఉన్న నిరక్షరాస్యులకు ఉల్లాస్ కార్యక్రమం అమలుకు లక్ష్యంగా నిర్దేశించిందని అన్నారు. మండలంలో ఉల్లాస్ కార్యక్రమంపై రివ్యూ నిర్వహించి వాలంటీర్లను గుర్తించాలని, ప్రతి వాలంటీర్ 5 నిరక్షరాస్యులకు అక్షరాస్యత నెర్పించేలా కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. మహిళా సంఘాలు, పంచాయతీ కార్యదర్శులకు మరోసారి లక్ష్యాన్ని నిర్దేశించి నిరక్షరాస్యుల గుర్తింపు ప్రక్రియ చేపట్టాలని అన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులు ఏ పాఠశాలలో ఎంత మంది ఉంటున్నారు, అవసరమైన సంఖ్యలో అందుబాటులో ఉన్నారా, లేదా పరిశీలించాలని, ఎక్కడా కూడా అనవసరంగా డిప్యూటేషన్ ఉండటానికి వీలు లేదని అన్నారు. మన సమాజంలో ఉపాధ్యాయ వృత్తి కంటే గొప్ప వృత్తి మరొకటి లేదని, ప్రతి ఒక్కరూ ఆ బాధ్యత దృష్టిలో ఉంచుకొని పని చేయాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నిర్ణిత క్యాడర్ కంటే అధికంగా స్టాఫ్ ఉన్నట్లు భవిష్యత్తులో తెలిస్తే సంబంధిత హెడ్ మాస్టర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. పాఠశాలలో అధికంగా ఉన్న డిప్యుటేషన్ లను రద్దు చేసి ఖాళీగా ఉన్న పాఠశాలలకు పంపాలని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాం బట్ట వచ్చిందని, మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు కుట్టి పాఠశాలలకు వస్తుందని, వీటి నాణ్యతను ముందుగా పరిశీలించాలని అన్నారు.

విద్యార్థులకు అవసరమైన మేర పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ వచ్చినవి అడిగి తెలుసుకున్నారు. జూన్ 2 వరకు ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేయాలని, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

బడి బాట కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో ఎంత మంది పిల్లలు ఉన్నారు, ఏ పాఠశాలలో చదువుతున్నారు, మన పాఠశాలలో చదివే విధంగా తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని, బడి బాట కార్యక్రమం పక్కా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులు కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. బడి బాట ప్రారంభానికి ముందు ప్రభుత్వ పాఠశాలల్లో సాధించిన విజయాల గురించి విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు.

మే 15 నాటికి ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ అప్ డేట్ చేయాలని, ఈ ప్రక్రియను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న స్థలం ఆధారంగా కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ న్యూట్రి గార్డెన్ ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని, అవసరమైన మొక్కలను నర్సరీ నుంచి తెచ్చుకోవాలని అన్నారు.

పాఠశాలలో విద్యార్థులు ఉల్లాసంగా గడిపేందుకు అవసరమైన క్రీడా సామాగ్రి పరికరాలను కొనుగోలు చేయాలని, దీనికి అవసరమైన గ్రాంట్ ను ప్రతి పాఠశాలకు అందించామని అన్నారు. త్రాగు నీటి సరఫరా సమస్యలు, అదనపు తరగతి గదుల అవసరాలు ఉన్న పాఠశాల వివరాల ప్రతిపాదనలు అందించాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, పాఠశాలల హెడ్మాస్టర్లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ......

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్
- మే 5 నుంచి మే 19 వరకు చెక్ బౌన్స్ కేసులకు సంబంధించి ముందస్తు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -6:** జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం చెక్ బౌన్స్ కేసులకు సంబంధించి ప్రత్యేక లోక్ అదాలత్ జూన్ 9 నుంచి 14 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మే 5 నుంచి 19 వరకు ముందస్తు లోక్ అదాలత్ ను జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రత్యేక లోక్ అదాలత్ లో ఇరు వర్గాల లేదా ఒక పక్షం జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే అందుకు సంబంధించిన కేసు వివరాలు పరిశీలించి , ఇరుపక్షాల వారిని పిలిపించి ఇరుపక్షాల సమక్షంలో, వారి న్యాయవాదుల సమక్షంలో మధ్యవర్తిత్వం నిర్వహించి ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనేందుకు ప్రయత్నం జరుగుతుందని అన్నారు.

ఇరువురి సమక్షంలో రాజీ వివరాలను రాతపూర్వకంగా రాసి ఇరు వర్గాలకు అవార్డు రూపంలో కేసు పూర్తయినట్టుగా తక్షణమే అందిస్తామని తెలిపారు. చెక్ బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని కోరారు.

జూన్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగిన సివిల్, క్రిమినల్, మోటార్ ప్రమాదాలు, బ్యాంక్ రికవరీ, వివాహ సంబంధ కేసులను పరిష్కరించుకోవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎంపీడీవోకు మల్టీపర్పస్ కార్మికులు సమ్మె నోటీస్ అందజేత

**అనంతగిరి సికె న్యూస్ ప్రతినిధి** అనంతగిరి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం గ్రామపంచాయతీ మల్టీపర్పస్ కార్మికులు సమ్మె నోటీసును ఎంపీడీవో రామచందర్ రావుకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అనంతగిరి మండల అధ్యక్షుడు దేగ హనుమంతు రావు మాట్లాడుతూ మే 20న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన నిధులు కేటాయించాలని ఈ సమ్మె తలపెట్టడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 12769 గ్రామపంచాయతీలో పనిచేస్తున్నామని 60 వేల మంది పంచాయతీ ఉద్యోగ కార్మికులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండు సురేష్, నిమ్మద ఉపేందర్ కే కిరణ్ కే హనుమంతరావు ఉమా ఏసమ్మ రేణుక తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనల ప్రకారం అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు......

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇళ్ల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- నిరుపేదలైన లబ్దిదారులకు డ్వాక్రా ద్వారా రుణాలు మంజూరు చేయాలి
- కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -06:** నిబంధనల ప్రకారం అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయింపు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతి, ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

పైలెట్ గ్రామాలలో 878 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే, 409 ఇండ్లు బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించామని, 370 లబ్దిదారులకు ప్రభుత్వం మొదటి విడత లక్ష రూపాయల ఆర్థిక సహాయం విడుదల చేసిందని అన్నారు. మిగిలిన గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని అధికారులు వివరించారు.

మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పైలెట్ ప్రాజెక్టు మంజూరు చేసిన ఇళ్ల పురోగతి, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికపై కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు ఒక గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను గ్రౌండింగ్ చేసే ముందు సంబంధిత లబ్దిదారులకు, మేస్త్రీ లకు మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇళ్లను చూపించి, తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇంటిని ఎలా నిర్మించుకోవాలో హౌజింగ్ శాఖకు ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన అసిస్టెంట్ ఇంజనీర్ ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

మండల కేంద్రాలలో జరుగుతున్న మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి వివరాలు ప్రతి వారం రిపోర్ట్ అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం 4 విడతల్లో లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందిస్తుందని, మొదటి విడత పెట్టుబడి పెట్టలేని నిరుపేదలు ఉంటే డ్వాక్రా ద్వారా రుణాలు అందించాలని, పైలెట్ ప్రాజెక్టు లో దాదాపు 300 పైగా పేదలకు అందించామని అన్నారు.

ఇంటి నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులతో చర్చించి త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని, డబ్బు సమస్య ఉంటే డ్వాక్రా ద్వారా రుణాలు అందించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వివరాలను ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శి ఫోటో తీసి అప్ లోడ్ చేస్తారని, వీటిని అసిస్టెంట్ ఇంజనీర్, డీ.ఈ. క్షేత్ర స్థాయిలో ధ్రువీకరణ చేస్తారని, జిల్లా కలెక్టర్ ఆమోదం తర్వాత ప్రభుత్వానికి వెళ్లి లబ్ధిదారులకు చెల్లింపులు జరుగుతాయని అన్నారు.

వివాదాలకు తావు లేకుండా లబ్దిదారుల జాబితా ఎంపిక చేయాలని, ఖమ్మం జిల్లాలో డబ్బులు లేని కారణంగా గ్రౌండ్ చేయకుండా ఎవరు వేచి చూసేందుకు వీలు లేదని కలెక్టర్ తెలిపారు. గ్రామాల వారీగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి అవసరమైన వారికి డ్వాక్రా రుణాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం జిల్లాకు 14 వేల 763 ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తే, 10 వేల 921 దరఖాస్తులు సర్వే చేసి 9 వేల 150 దరఖాస్తులకు అర్హత ఉందని తేలిందని తెలిపారు. తుది లబ్దిదారుల జాబితా ర్యాండమ్ గా చెక్ చేసి అర్హులకు మాత్రమే జాబితాలో చోటు కల్పించారా లేదా గమనించి వివరాలు అందించాలని అన్నారు.

ర్యాండమ్ చెక్ పూర్తి చేసుకున్న తర్వాత ఎంపిక చేసిన అర్హుల జాబితాను ఆమోదం తీసుకొని గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులకు మాత్రమే ఇళ్ల కేటాయింపు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, ఈఈ హౌసింగ్ బి. శ్రీనివాస్, డిఇఓ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ కల్లూరు రాంచందర్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు. లల

# ఘనంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 06,**
మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు, అభిమానులు ఎమ్మెల్యే పాయంకి పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పలువురు రక్తదానం చేశారు. ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదానం చేసిన అభిమానులకు, నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులకు, మహిళ నాయకుల కు,అనుబంధ సంఘాల నాయకులకు, ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు,కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు, హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , టౌన్ అధ్యక్షులు, శివ సైదులు , మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య , అన్ని మండలాల మండల నాయకులు, అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా సాగుతున్న ప్రజా ప్రభుత్వ పాలన....

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**వర్షాకాలంలోపు గ్రామాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు పూర్తి**

**భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు**

**కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రివర్యులు పొంగులేటి**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/ కూసుమంచి, మే -6:**
సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

మంగళవారం మంత్రి, కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

కూసుమంచి మండలం నేలపట్ల గ్రామం ఎస్సీ కాలనీలో 24 లక్షలతో, మల్లేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో 36 లక్షలు, జక్కేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలు అంచనా విలువతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, 15 కోట్ల అంచనా వ్యయంతో పాలేరు పట్టణ పరిధిలో సూర్యాపేట- అశ్వరావుపేట రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.

నేలపట్ల గ్రామంలో పెండింగ్ అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు వర్షాకాలంలోపు పూర్తి చేస్తామని, ఇండ్లపై నుంచి వెళ్తున్న హై టెన్షన్ విద్యుత్ వైర్లను తొలగించే కార్యక్రమం చేపట్టామని, గ్రామాల మధ్య లింక్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నామని, సాగునీరు అందించే చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రభుత్వం రేషన్ ద్వారా నిరు పేదలకు ఉగాది నుండి సన్న బియ్యం సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ కమిటి అందించిన జాబితా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడా చిన్న పొరపాటు జరగడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తామని అన్నారు.

రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకున్నామని అన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపేదలకు ఇచ్చిన భరోసా ప్రకారం చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఇచ్చిన ప్రతి మాటను పేదవానికి చేర్చడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏడిఏ సరిత, కూసుమంచి మండల తహశీల్దార్లు కరుణశ్రీ, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా యువ వికాసం లబ్దిదారుల ఎంపిక......



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి విభాగంలో కేటాయించిన యూనిట్ల లో 1:2 నిష్పత్తిలో జాబితా అందించాలి
- కలెక్టరేట్ లో రాజీవ్ యువ వికాసంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -6:**
రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లబ్దిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ప్రతి మండలంలో ఎస్సి, ఎస్టీ, బీసి, మైనారిటీ, ఈబీసీ వర్గాల క్రింద రాజీవ్ యువ వికాసం క్రింద ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని ధృవీకరణ చేశాం, అర్హుల ఎంపికకు తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ మండలాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ 90 శాతం పైగా పూర్తయిందని అన్నారు. తుది లబ్దిదారుల జాబితా ప్రతి విభాగంలో తయారు చేయాల్సి ఉంటుందని, బ్యాంకర్ల చేత లింకేజి రుణాలు మంజూరు చేసుకొని, జూన్ 2 నుంచి యూనిట్ల గ్రౌండింగ్ పై శ్రద్ధ పెట్టాల్సి ఉంటుందని అన్నారు. యువ వికాసం పథకం లబ్దిదారుల జాబితా ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎటువంటి ఒత్తిడులకు తావు ఇవ్వడానికి వీలు లేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో న్యాయంగా ఉన్న అర్హుల జాబితాను ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ప్రతి మండలంలో వివిధ విభాగాలకు కేటాయించిన యూనిట్ల లక్ష్యం మేరకు 1:2 నిష్పత్తిలో లబ్దిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. యువ వికాసం పథకం ద్వారా ప్రజల జీవితాల్లో మంచి మార్పు సాధ్యమవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. యువ వికాసం దరఖాస్తుదారులలో లబ్దిదారుల ఎంపిక సమయంలో దివ్యాంగులకు, మహిళలకు, అతి పేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. నాణ్యతతో కూడిన 1:2 నిష్పత్తి జాబితా త్వరితగతిన సమర్పించాలని, ప్రభుత్వం నుంచి బీసీ ఫెడరేషన్ లకు కేటాయింపు జరగకపోతే, మన జిల్లాలో ఉన్న జనాభా లెక్కల ఆధారంగా కేటాయింపు చేసి ప్రతిపాదనలు అందించాలని అన్నారు.

ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# చెక్కు బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి.

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 06,** బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, ఇతరులు వేసిన చెక్కు బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ వచ్చే నెల 9 నుండి 14 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కొత్తగూడెం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ఈనెల 5 నుండి 19 వరకు ముందస్తు లోక్ అదాలత్ ను జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహిస్తామన్నారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతు ప్రత్యేక లోక్ అదాలత్ లలో ఇరువర్గాలు కానీ కేసులలో ఉన్న ఏ ఒక్క వ్యక్తి గానీ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించి మేము కేసు రాజీ పరుచుకుంటామని తెలిపితే న్యాయ సేవా అధికార సంస్థ వారు అందుకు సంబంధించిన కేసు వివరాలు తెలుసుకొంటారన్నారు. వారి కేసు ఏ కోర్టులో ఉన్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు తెప్పించుకొని ఆ కేసులలో ఉన్న ఇరవర్గాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకి పిలిపించి ఇరువర్గాల సమక్షంలో గానీ వారి న్యాయవాదుల సమక్షంలో గానీ లేదా మధ్యవర్తిత్వం నిర్వహించి వారికి ఆమోదయోగ్యమైన పరిష్కారము కనుగొనేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఇరువురి సమక్షంలో రాజీ వివరాలను రాతపూర్వకంగా రాసి ఇరు వర్గాలకి అవార్డు రూపంలో కేసు పూర్తయినట్టుగా అవార్డు కాపీని తక్షణమే అందజేసేందుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. పై ప్రత్యేక లోక్ అదాలతులలో ఎవరైనా కక్షిదారులు డబ్బులు పూర్తిగా చెల్లించాటానికి సిద్ధంగా లేకపోయినట్లయితే కేసు వేసిన వ్యక్తిని ఒప్పించి కొన్ని వాయిదాలలో చెక్ అమౌంట్ చెల్లించేలా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మధ్యవర్తులు కృషి చేస్తారన్నారు. కావున చెక్కు బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్ లన్ని పైన సూచించిన తేదీలలో సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు విజ్ఞప్తి చేశారు.



# ఎల్ఓసి చెక్కు అందజేత.



**సికే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు మే 6.**
వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన వెలిమినేటి శంకరయ్య ఇటీవల పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి గారి సహకారంతో 300000 రూపాయలు ఎల్ వో సి చెక్కు వారి కుమారుడైన ఎలిమినేటి రాముకు ఈరోజు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండారి నరసింహారెడ్డి మాజీ సర్పంచి పోలేపాక చెమ్మయ్య మాజీ ఎంపిటిసి పోలేపాక చంద్రయ్య ఆవుల సత్యనారాయణ పోలేపాక యాదయ్య విష్ణుమూర్తి ఆవుల అంజయ్య బుర్ర మల్లేశా బత్తిని వెంకటేష్ మర్రి నాగరాజు జనుకల ఉదేష్ వేముల ఎట్టయ్య మీసాల మచ్చ గిరి కసర బోయిన అంజయ్య బైండ్ల అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

# సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావును అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్.

భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ రామిరెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 06,** హైదరాబాదులోని మేడ్చల్ లో 3,4 తారీకులలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో పవర్ లిఫ్టింగ్ ప్రాక్టీస్ చేస్తున్న రిటైర్డ్ ఎస్బిఐ మేనేజర్ డివి శంకర్రావు బంగారు పతకం సాధించడం జరిగింది. పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ట్రేజరర్ మహంతి వెంకటకృష్ణాజి రజిత పతకం ను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డివి శంకర్రావుకి 73 సంవత్సరాల వయసులో బైపాస్ సర్జరీ అయినా కూడా పట్టుదల కార్యదీక్షతో పవర్ లిఫ్టింగ్ లో మూడు నెలల సమయంలోనే ఓనమాలుతో ప్రారంభించి ఖమ్మంలో జరిగిన రెండు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో బంగారు పతకము, మరియు మూడు నాలుగు తారీకులలో హైదరాబాద్ మేడ్చల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీలలో కూడా బంగారు పతకం సాధించడం జరిగింది. అతి తక్కువ కాలంలోనే ఇంతటి విజయానికి కారణమైన, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని, మరియు అసోసియేషన్ సభ్యులైన, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మహంతి వెంకటకృష్ణాజి, గూగులోతు శోభ నాయక్ లను కూడా ఈ సందర్భంగా అభినందించారు.

# పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా పాలన....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- గ్రామాలలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసిన మంత్రివర్యులు పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే - 06:** పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

మంగళవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామం ఎస్సీ కాలనీలో 52 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలు, 6 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న పాలేరు గ్రామం సూర్యాపేట -అశ్వరావుపేట రోడ్డు సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, ఒక కోటి 50 లక్షలతో నిర్మించనున్న మారెమ్మ టెంపుల్ - కేంద్రీయ విద్యాలయ రోడ్డు కరుణగిరి జంక్షన్ అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేసి, గోల్లపాడు గ్రామంలో 16 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సిసి రోడ్ల నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేసారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రాధాన్యత భావిస్తూ పాలన సాగిస్తుందని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, ఉగాది నుండి సరఫరా చేస్తున్న సన్న బియ్యం సరఫరా, మొదటి విడత రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు వేస్తున్నామని అన్నారు.

తరతరాల నుండి మనకు ఉన్న ఆస్తుల పట్ల గత ప్రభుత్వం ధరణి పేరుతో అభద్రత కల్పించిందని, రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించి భూ భద్రత కల్పించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

గత ప్రభుత్వం మన మీద అప్పుల భారం పెట్టినప్పటికీ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.

గోల్లపాడు గ్రామంలో రోడ్డు విస్తరణ పనులకు ఒప్పుకొని స్థలాలు కేటాయించిన ప్రజలకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం తరఫున ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటామని అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పెద్దతండా వద్ద కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడివో కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి, ఇతరులకు తోడ్పాటు అందించాలి .....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు విద్యార్థులు క్రమ పద్ధతిన కృషి చేయాలి
- ప్రభుత్వ విద్యారంగంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్.

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -06:**
విద్యార్థులు ఆధునిక టెక్నాలజీని అవగాహన చేసుకుని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం జిల్లాలోని వెనుకబడిన తరగతుల బాలుర, బాలికల కళాశాలల వసతి గృహములలో 2024-25 సంవత్సరములో ఇంటర్మీడియెట్ చదువుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇంటర్ లో సి.హెచ్. త్రివిక్రమ్ 958/1000, కె. రేష్మ 957/1000 మార్కులు సాధించినందుకు, మెమెంటో తో పాటు ఒక్కొక్కరికీ పది వేల రూపాయిల చొప్పున ప్రోత్సాహకం అందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని, ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని సూచించారు.

మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని సలహాలు అందిస్తారని, మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట



తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కె. రవిబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, సకాలంలో పూర్తి చేయాలి...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు.**

**నగరంలోని 46వ డివిజన్ లో సిసి డ్రైన్స్, కల్వర్ట్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు తుమ్మల.**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -6:** అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

మంగళవారం నగరంలోని 46వ డివిజన్, జూబ్లీపురాలో 33.95 లక్షల మునిసిపల్ సాధారణ నిధులతో నిర్మించనున్న సిసి డ్రైన్స్, కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత అధికారులతో పాటు ప్రజలపై ఉందన్నారు.

అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు ప్రజాప్రతినిధులు నిరంతరం పరిశీలన చేయాలని, లోటుపాట్లు ఉంటే, కమిషనర్ దృష్టికి తేవాలని అన్నారు. నగరాన్ని సుందర, స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుటకు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...



- తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లు
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- బోనకల్ మండలం సీతానాగారం, తూటికుంట్ల గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్లు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/బోనకల్, మే-6:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం సీతానాగారం, తూటికుంట్ల గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా సీతానాగారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 29, తూటికుంట్ల గ్రామ రెవెన్యూ సదస్సులో 91 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ద్వితీయ వార్షికోత్సవం

**2025 జాతీయ విశిష్ట సేవా రత్న పురస్కారాలు కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే**

**సికె న్యూస్ ప్రతినిధి సత్తుపల్లి -** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా 2025 జాతీయ విశిష్ట సేవా రత్న పురస్కారాలు కార్యక్రమం లో సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో నిర్వహించగా ముఖ్య అతిధులుగా పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ..ఆత్మీయ అతిథులు టీ కిరణ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్,చిలుముల బాల్ రెడ్డి కలరత్న,నేరెళ్ల శ్రీనివాస్ రావు భారీ అసోసియేషన్ అధ్యక్షులు,శ్రీమతి పోలిశెట్టి హైమావతి , ప్రముఖ న్యాయవాది మరియు ప్రముఖులు పాల్గొన్నారు.. ఆషా స్వచ్ఛంద సంస్థ ద్వారా 25 సంవత్సరాలనుండి చేస్తున్న సేవా కార్యక్రమాలు, ప్రజలు అందించిన ఆదరణ గురించి సమావేశం లో పంచుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్..

# ఆత్మకూరు మండల కేంద్రంలో జరుగుతున్న డబుల్ రోడ్డు పనులను పరిశీలించిన

ప్రభుత్వ విప్పు ఆలేరు శాసనసభ్యులుబీర్ల ఐలయ్య



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** మండల కేంద్రంలో జరుగుతున్న డబుల్ రోడ్డు పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారు అదేవిధంగా మెయిన్ రోడ్డు నుండి అంగడి వరకూ రోడ్డు మధ్య నుంచి ఇరు ప్రక్కల 18,18 ఫీట్ల సీసీ రోడ్డు నిర్మాణం చేయాలి అని కాంట్రాక్టర్లను మరియు అధికారులను ఆదేశించడం జరిగింది... ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్ పార్టీ నాయకులు యూత్ నాయకులు మండల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మహల్ ఎలికట్ల గ్రామంలో బీసీ సేన మహిళ విభాగం కమిటీల ఎన్నిక



**సి కే న్యూస్ షాద్ నగర్:మే 6:** ఫరూక్ నగర్ మండలం పరిధిలోని మహల్ ఎలికట్ల గ్రామంలో మంగళవారం జాతీయ బీసి సేన ఫరూక్ నగర్ మండల మహిళ విభాగం అధ్యక్షులు జక్కుల జంజగారి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సము వేశానికి ముఖ్య అథితులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి జివ్వ సుధకర్, షాద్ నగర్ నియోజక వర్గం కార్యదర్శి జూపల్లి చంద్ర శేఖర్ షాద్ నగర్ నియోజక వర్గం మహళ అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఫరూక్ నగర్ మండలం అధ్యక్షులు మేకల చేపటేష్, నంది నామ మండలం ఉపాధ్యార్థులు మెలగసి నర్సింలు నియెజకవర్గ కార్యవర్గ సభ్యులు చెన్న బాలరాజ్ నాయకురాలు అనూప స్రవంతి రాజ్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లడుతు బీసీ మహిళలు గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఐక్యతగా వుండి తమ హక్కుల కోసం పోరడాలిని పిలుపునిచ్చారు అనంతరం మహల్ ఎలికట్ల జాతీయ బీసీ సేన మహిళ అధ్యక్షరాలుగా

1. పిట్టల మంజుల
2. పెరుమళ్ళ సువర్ణ
3. సుప్రమోణి రేణుక

ఏకగ్రీవంగా ఎక్కుకోవడం జరిగింది.

ఫరూక్నగర్ మండల మహిళ కార్యదర్శిగా గుళ్ళె సరస్వతినీ ఎన్నుకోవడం జరిగింది.

## చేగుంట మండల్ బిజెపి అధ్యక్షుడిగా, దొంతి రెడ్డి ఎల్లారెడ్డి

**మే 06 ( సీ కే న్యూస్)**



**చేగుంట:** చేగుంట మండల్ గొల్లపల్లి గ్రామానికి చెందిన దొంతి ఎల్లారెడ్డిని భారతీయ జనతా పార్టీ, మండల అధ్యక్షుడిగ గొల్లపల్లి, చెందిన దొంతి రెడ్డి ఎల్లారెడ్డిని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఎల్లారెడ్డి గతంలో రెండు పరిహారాలుగా అధ్యక్షుడుగా, పనిచేయడం జరిగింది, ప్రస్తుతం తాజా మాజీ సర్పంచ్ కూడా చేసారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి తనను చేగుంట మండల బిజెపి పార్టీ అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కార్యవర్గం, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, పార్టీ పటిష్టానికి కృషి చేస్తానని, అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు వ్యవహరిస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజార్టీ స్థానాల్లో కాషాయ జెండా ఎగుర వేయడమే లక్ష్యమని అన్నారు. ప్రతి కార్యకర్త తనకు అండగా ఉండాలని కోరారు.

# ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే జారె.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 06,**



ఇందిర సౌర జలవికాసం అనే నూతన పథకం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన శుభ సందర్భంలో ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పోడు పట్టాలు పొందిన రైతులు వ్యవసాయ రంగంలో ముందుంటూ అభివృద్ధి చెందాలనే ఆలోచనతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొదటి సారిగా పైలట్ ప్రాజెక్టు కింద చంద్రుగొండ మండలం

బెండాలపాడు గ్రామాన్ని ఎంపిక చేసిన నేపథ్యంలో ఈనెల 10వ తారీకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్కఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న సందర్భంలో బెండాలపాడు గ్రామంలో జరుగుతున్న ఏర్పాట్లను ఐటిడిఏ పీవో బి రాహుల్ , స్థానిక ఎంపీడీవో అశోక్, ఎమ్మార్వో సంధ్యారాణి , వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించి ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించిన శాసనసభ్యులు జారె ఆదినారాయణ.

# మహాకవి బోయి భీమన్న రచనల్లో సామాజిక చైతన్యం ప్రాణం

● ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నల్లా నరసింహామూర్తి



**అమలాపురం సి కే న్యూస్ మే 6 :**సాహితీ శిఖరం మహాకవి బోయి భీమన్న కవిత్వం లో సామాజిక చైతన్యం నిండి ఉందని అది ఆనాటికి ఈనాటికి సమాజాన్ని చైతన్యవంతం చేసిందని శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు, కోనసీమ రచయితల సంఘం కార్యదర్శి ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నల్లా నరసింహామూర్తి అన్నారు.
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో దాబాగార్డెన్స్ నందు ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక జిల్లా శాఖ, కోనసీమ రచయితల సంఘం ఆధ్వర్యంలో మహాకవి బోయి భీమన్న-కవిత్వం సామాజిక చైతన్యం అనే అంశంపై మంగళవారం జరిగిన ప్రసంగ తరంగం 76 వ సభలో డాక్టర్ నరసింహామూర్తి ప్రసంగించారు.
కోనసీమ లోని మామిడికుదురు గ్రామంలో జన్మించి మహాకవిగా ఎదిగి కళా ప్రపూర్ణ, పద్మశ్రీ, వంటి ఎన్నో బిరుదులు, కేంద్ర రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డులు,సాధించి తెలుగు సాహిత్యం లోని అన్ని ప్రక్రియ లోనూ 70 గ్రంథాలకు పైగా రచించిన మహాకవి బోయి భీమన్న తెలుగు సాహిత్యంలో వెలుగు శిఖరం అని అన్నారు".నేను సూర్యుని కాదు చంద్రుణ్ణి నాకున్నది ఎండ కాదు గుండె "అంటూ భీమన్న శాంతి విప్లవాన్ని ప్రకటించారని ఆయన అన్నారు. ఆయన రచించిన పాలేరు నాటక స్ఫూర్తితో ఎందరో పేదలు దళితులు విద్యను అభ్యసించి ఉన్నత పదవులు పొంది చైతన్యవంతు లయ్యారని ఆయన అన్నారు 19 71 లో కళా పరిపూర్ణ, 1973లో పద్మశ్రీ, ,19 76 లో కాశీ విద్యాపీఠం గౌరవ డాక్టరేట్ 2001లో పద్మభూషణ్ వంటి ఎన్నో బిరుదులు ఆయనను వరిం చాయిని నరసింహ మూర్తి అన్నారు. ఆయన రాసిన నాటకాలలో పేరు పొందినవి పాలేరు ,కూలి రాజు, ప్రగతి ,పడిపోతున్న అడ్డుగోడలు వంటివి ప్రజాదరణ పొందాయని ఆయన అన్నారు. ఆయన రచనల్లో జాన ప దు ని జాబులు ఉగా దు లు పిల్లి శతకం, గుడిసెలు కాలి పోతు న్నాయి, రాగోద యం వంటివి ఆయన ను మహాకవిగా నిల బెట్టాయని ఆయన అన్నారు. 1975లో ఆయన రచించిన సం చల మైన కవితా సంపుటి "గుడిసెలు కాలిపోతు న్నాయి"కి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది అని ఆయన అన్నారు సభకు కోనసీమ రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ బి.వి.వి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. కోనసీమ లోని చిన్న గ్రామమైన మామిడికుదురు గ్రామంలో జన్మించిన మహాకవి బోయ భీమన్న మహాకవిగా ఎదగడం కోనసీమ వాసులకు గర్వకారణం అని ఆయన అన్నారు. నేటి తరం కవులు బోయ భీమన్న రచనలను చదవాలని ఆయన అన్నారు.
, మహాకవి బోయి భీమన్న,చిత్రపటానికి శ్రీ శ్రీ కళా వేదిక కన్వీనర్, కోనసీమ రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ బి.వి. వి సత్యనారాయణ డాక్టర్ నల్లా నరసింహమూర్తి, కదలి రామకృష్ణారావు, డాక్టర్ శ్రీపాద రామకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బుర్రకథ కళాకారులు కదలి సత్యనారాయణ, పసలపూడి సతీష్ పోలిశెట్టి అనంతలక్ష్మి దేవి పాల్గొన్నారు.

## మే20 తేది నాడు సమ్మె జయప్రదం చేయండి.

సిఐటీయు కమిటీ సమావేశం తీర్మానం.



**చోడవరం సి కే న్యూస్ మే 6 ::**కేంద్రంలోని నరేంద్ర మోడీ నేతృత్వంలో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం,దేశంలోని కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేసే విధంగా లేబర్ కోడ్స్ తెచ్చిందని, ఈ లేబర్ కోడ్స్ రద్దు, కనీస వేతనాలు , రైతులకు గిట్టుబాటు ధర డిమాండ్లతో జరగబోవు మే 20వ తేదీ నాడు సమ్మెలో కార్మికులు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గూనూరు. వరలక్ష్మి, జిల్లా కోశాధికారి వి. వి.శ్రీనివాసరావు. లు పిలుపునిచ్చారు. ఈరోజు చోడవరం లో సీఐటీయూ మండల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ వల్ల సమ్మె చేసే హక్కు , సంఘం పెట్టుకునే హక్కు, పనిగంటలు పెంచడం, పారిశ్రామిక వివాదాలు చట్టానికి తూట్లు పొడవటం వంటి అనేక దుర్మార్గమైన విధానాలు ఈ లేబర్ కోడ్స్ లో పొందుపరిచారని .వీటిని ఎట్టి పరిస్థితుల్లో ఆమోదించకుండా తిప్పుకొట్టాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మే20తేది నాడు దేశవ్యాప్త సమ్మె జరుగుతుందని. దీనిలో కార్మికులు, రైతులు, కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. వి నాయుడు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు కె. వరలక్ష్మి, బి. రామలక్ష్మి, అంగన్వాడీ యూనియన్ నాయకులు కొండమ్మ, రత్నం, నాగిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారికి సమ్మె నోటీస్ ఇచ్చిన సీఐటీయూ



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్) మే 06,**మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలనీ కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో టేకులపల్లి మండలం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మంగళవారం వినతిపత్రం అందజేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్నదని కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని దానికి అందులో భాగంగా 4 లేబర్ కోడ్ లను తెచ్చిందని దానికి వ్యతిరేకంగా మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పీహెచ్సీ డాక్టర్ కి సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ నబి, వీరన్న, వజ్జ సుశీల, సుగుణ, చంద్రకళ, మజహరి, విజయ, హైమావతి, తాళ్లూరి కృష్ణ, రమణ, విజయ, మల్లీశ్వరి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# రోళ్లపాడు గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,(వెంకటేష్) మే 06,**టేకులపల్లి మండలం రోళ్లపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం సందర్శించారు. త్వరలో శంకుస్థాపన కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో ఎంపిక అయినటువంటి అర్హులైన లబ్ధిదారుల ప్రతీ ఇంటిని సందర్శించి పథకాన్ని దుర్వినియోగం చేయకుండ పారదర్శకంగా ఎంపిక పక్రియ చేయాలనీ ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తగు సూచనలను చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి విడతలో ఇండ్లు రానివారు నిరాశ చెందవద్దని అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇండ్లు మంజూరు ఈ ప్రభుత్వంలో అవుతుందని హామీ ఇచ్చారు. లబ్దిదారులు అధికారులు ఇచ్చినటువంటి నమూనా ప్రకారం ఇండ్లు నిర్మాణం ప్రారంభించాలని 400 చదరపు అడుగులు తగ్గకుండ 600 చదరపు అడుగులు మించకుండా ఇండ్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, ఎంపీఓ గణేష్ గాంధీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, శివ, ఊక్కోజు ఉదయ్, సర్దార్, బొడ్డు అశోక్, స్థానిక పంచాయతీ సెక్రటరీ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అడవిని వీడండి జనజీవనంలోకి రండి





- లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున ప్రతిఫలాలు
- జీవనోపాధి గ్రామాలకు సదుపాయాలు
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- 14 మంది నిషేధిత మావోయిస్టులు లొంగుబాటు

**భద్రాద్రి కొత్తగూడెం సికె న్యూస్ ప్రతినిధి** అడవిని వీడి జన జీవనంలోకి రావాలని స్వచ్ఛందంగా లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు సభ్యులకు ప్రభుత్వం తరపున ప్రతిఫలాలు ఇవ్వడం జరుగుతుందని భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.
నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 14 మంది సభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. వివిధ క్యాడర్లో పనిచేస్తున్న 14 మంది సభ్యులు స్వచ్ఛందంగా లొంగిపోవడం జరిగిందని వివరించారు. నక్సలిజంలో కాలం చెల్లిన సిద్ధాంతాలు ఉండడంవల్ల వీటిని గమనించిన కొంతమంది సభ్యులు లొంగిపోయేందుకు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. లొంగిపోయిన సభ్యులకు ప్రభుత్వం తరపున అనేక సౌకర్యాలు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. లొంగిపోయిన వారికి వెంటనే 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుందని తర్వాత ఉపాధి కొరకు దశలవారీగా ఆర్థిక సహాయం ప్రభుత్వ తరపున చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. తెలంగాణ పోలీస్ శాఖ లుంగీ పైన మావోయిస్టు సభ్యులకు అందిస్తున్న పునరావాస సౌకర్యాలకు ఆకర్షితులై వివిధ కేడర్లో ఉన్న వారంతా తమ ఆయుధాలను విడిచిపెట్టి పోలీసులు ఎదుట లొంగిపోతున్నట్లు వివరించారు.

**జనవరి నుండి ఇప్పటివరకు 257 మంది లొంగుబాటు...**

ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటివరకు 257 మంది వివిధ హోదాలో ఉన్న మావోయిస్టు సభ్యులు లొంగిపోయినట్లు తెలిపారు. గత కొంతకాలంగా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ ఆదివాసి ప్రజలలో ఆదరణ నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతంతో పాటుగా ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ ఈ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసి ప్రజలు జీవనం సాగించడానికి నిత్యం సంచరించే ప్రదేశాలలో మందు పాతర్లను అమర్చుతూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. మావోయిస్టు పార్టీ నాయకుల దుశ్చర్యలతో ఆదివాసి ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ చాలా ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. కొంతమంది అమాయక ఆదివాసీలను పోలీస్ ఇన్ఫార్మర్ల పేరుతో చంపడం హింసించడం జరుగుతుందన్నారు. మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సభ్యులు స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోయి వారి కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. లొంగిపోయిన సభ్యులకు పునరావాసం జీవనోపాధి కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఎస్పీ రోహిత్ రాజు స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగస్తులను అవమానపరిచే విధంగా మాట్లాడడం బాధాకరం



- ఉద్యోగస్తులకు అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే
- ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్

**భద్రాద్రి కొత్తగూడెం సికె న్యూస్ ప్రతినిధి**సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగస్తులను అవమానపరిచే విధంగా మాట్లాడడం బాధాకరమని సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొత్తగూడెం డివిజన్ మాజీ ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నన్ను కోసినా ఉన్న ఆదాయానికి మించి ఉద్యోగులకు పైసా ఇవ్వలేను అంటూ దురుసుగా మాట్లాడడం విచారకరమన్నారు. ఉద్యోగస్తులు అందరూ ప్రభుత్వంలో భాగస్వాములేనని పరిపాలకులు తయారుచేసిన చట్టాలను అమలుపరిచే బాధ్యతను తమ భుజస్కందాల మీద వేసుకొని త్యాగపూరిత గురుతర బాధ్యతను నిర్వర్తించే ఉద్యోగస్తులను బాధ పెట్టి అవమానపరిచే ఏ ప్రభుత్వము మనుగడ సాగించలేదని చరిత్ర చెబుతున్నదని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక ఇంటికి తండ్రిగా ఉన్న యజమాని కుటుంబాన్ని ఏదో ఒక విధంగా పోషించాల్సిన బాధ్యత తనదేనని ఆ బాధ్యతను విస్మరించి నేను పోషించలేను అని అనడం అసమర్థతకు నిదర్శనమని అన్నారు. ఇదే విషయమై మాజీ గవర్నర్ మాజీ సీనియర్ ముఖ్యమంత్రి ఆర్థిక అపరచాణక్యుడు రోశయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు అమలు పరచలేని ఇబ్బడి ముబ్బడి వాగ్దానాల నిచ్చి గెలుపు కొరకు ప్రజలను మభ్యపెట్టి గెలిచినంక ఆదాయం అప్పులు కట్టడానికే సరిపోతుందని ఆదాయ వనరులు లేవని గత ప్రభుత్వం మొత్తం లూటీ చేసుకుని వెళ్లిందని మాట్లాడడం అసమర్థతకే నిదర్శనమని అది ఎంత మాత్రం చెల్లుబాటు కాదని అన్న మాటలను ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల గుర్తు చేశారు.
ఎన్నికల స్టంట్ గా గెలవడానికి సంక్షేమ పథకాలు అంటూ ఆచరణకు సాధ్యం కానీ స్కీములను వాగ్దానం చేసి ప్రభుత్వ ఆదాయం అంతా ఆ సంక్షేమ పథకాల అమలుకే ఆదాయమంతా సరిపోతుందని బహిరంగంగా మాట్లాడడం అటు ప్రజలలోను ఇటు ప్రతిపక్షాలలోనూ ప్రభుత్వం యొక్క ప్రతిష్టను దిగజారుస్తుందన్న ఆలోచన కూడా లేకుండా ఈ ప్రభుత్వం నడవడం ఎంతో విచారకరమన్నారు. నియంతృత్వ ప్రజా కంటక దుష్ట పరిపాలన అంతం కావాలని ప్రజాస్వామ్య పరిపాలనతో కూడిన ప్రభుత్వం ఏర్పడాలని తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలతో పాటు ఉద్యోగస్తులందరూ కూడా ముక్తకంఠంతో ఎలుగెత్తి సంఘటితమై ఒక చారిత్రాత్మక ఉద్యమంలా భాగస్వాములై
మేము సైతం అంటూ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా రేవంత్ రెడ్డిని అంగీకరించి ఆమోదించి అనుసరించి ఎన్నో అడ్డంకులను ఎదిరించి ఒక యజ్ఞంలా ఎన్నికలలో పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని చారిత్రాత్మక విజయంతో గెలిపిస్తే ఉద్యోగులను అవమానపరిచే విధంగా మాట్లాడడం అత్యంత బాధాకరమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి తమ ప్రభుత్వ ఏర్పాటుకు అసలు సిసలైన మూల స్తంభాలాంటి ఉద్యోగస్తులను అవమానపరచడం అగౌరవ పరచడం యదార్థ బాధలను గాథలను అవహేళన చేసి వాళ్లను టార్గెట్ చేసి మాట్లాడటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమంజసం కాదని ఇటువంటి అనాలోచిత వైఖరి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంకా వ్యతిరేకత పెంచుతుందని ఉద్యోగస్తులకు రావలసిన హక్కులను న్యాయంగా ఇవ్వవలసిన రాయితీలను కల్పించి ఉద్యోగస్తుల కుటుంబాలకు న్యాయం చేసి ఉద్యోగ భద్రత కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొత్తగూడెం డివిజన్ ఉపాధ్యాయ జేఏసీ మాజీ చైర్మన్ భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు.